

VISALAANDHRA Phone 5301 ఉదయం ★ Regd No. H. 201

విశాలాంధ్ర

నంపుటి 19 నంచిక 69] విజయవాడ 29—5—1969 గురువారం [6 పేజీలు 12 పై.



అతివాద అవకాశవాద ఒంటెత్తు విధానాలు చేపట్టిన చైనా పార్టీ

మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో నిశిత విమర్శ

కలకత్తా, మే 28

చైనా పార్టీ 9 వ మహాసభలో ఆమోదించిన విధానం, ప్రమాదకరమైన అతివాద అవకాశవాదంతోను, ఒంటెత్తు పోకడలతోను కూడుకుని ఉన్నదని మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో నేడొక సుదీర్ఘ ప్రకటనలో ఖండించింది. 1957 మాస్కో ప్రకటనకు ఈ విధానం వ్యతిరేకమని తెలియజేసింది. మావోను శాశ్వత అధ్యక్షుడుగా పేర్కొంటూ చైనా పార్టీ నిబంధనావళిని మార్చినందుకు ఆశ్చర్యం వెలిబుచ్చుతూ, మావో సేటుంగ్ ఏవో కొత్త సిద్ధాంత పరిశోధనలు చేశాడన్న ప్రస్తావనను, మార్క్సిస్టు పార్టీ నిశితంగా విమర్శించింది.

మార్క్సిస్టు లెనినిస్టు ప్రపంచ దృక్పథం నుండి చైనా కమ్యూనిస్టు పార్టీ ఎంతగానో రోగమిస్తున్నదని నిరూపిస్తున్నదని మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో పేర్కొన్నది.

మే 24 వ తేదీతో ముగిసిన మూడురోజుల పొలిట్ బ్యూరో సమావేశం చైనా కమ్యూనిస్టుపార్టీ నివెదికను, చైనాకమ్యూనిస్టుపార్టీ నూతన నిబంధనావళిని సుదీర్ఘంగా చర్చించి 5 000 మాటల తీర్మానాన్ని ఆమోదించింది

ప్రపంచ సమస్యలపై చైనాపార్టీ దృక్పథం గతంలో ఆమోదించిన మార్క్సిస్టు, లెనినిస్టు-దృక్పథంతోనూ 1957 మాస్కో ప్రకటనతో సంబంధం లేకుండా వున్నదని పొలిట్ బ్యూరో పేర్కొన్నది.

జూన్ 14 వ తేదీన రానిన లేఖలో చైనా కమ్యూనిస్టు పార్టి 1960. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల ప్రకటన ప్రతిపాదనను ఆమోదించింది కాని ఆ విమ్మట ఆ విధానాన్ని విమర్శించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీ ఏ 81 కమ్యూనిస్టుపార్టీలతో కలసి 1960 ప్రకటనపై సంతకం చేసినంతో ఆ 81 పార్టీలు (అల్బేనియా మినహా) రివిజనిస్టు పార్టీలని పేర్కొంటూ ఏకపక్షంగా వాటిని గుర్తించేందుకు నిరాకరిస్తున్నది. పొలిట్ బ్యూరో విమర్శించింది

మావో సేటుంగ్ ఆలోచనపట్ల విశ్వాసాన్ని ప్రకటించిన పార్టీలు నిజమైన మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతాలపై ఏర్పడిన విప్లవ పార్టీ అని పేర్కొంటు మిగతా పార్టీలు రివిజనిస్టుపార్టీలు చైనా పార్టీని పేర్కొంటున్నది ఇతర పార్టీల వ్యవహారంలో జోక్యం కిసుకోరాదనటానికి యిదేనా విదర్శనం అని మార్క్సిస్టుపార్టీ ప్రశ్నించింది

మావో సేటుంగ్‌కు జీవిత అధ్యక్షి పదవిని కట్టబెట్టేందుకు రాజ్యాంగంలో కల్పించిన అవకాశాన్ని మార్క్సు లెనిన్‌లలో సమానమైన వ్యక్తిగా మావో సేటుంగ్‌ను చైనా కమ్యూనిస్టుపార్టీ పేర్కొనటాన్ని మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో కీలించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీకి, చైనా ప్రజాతంత్ర రిపబ్లిక్ నాయకుడుగా మావో సేటుంగును పేర్కొనటం అనేవి వారసునిగా లిన్ పియావోను ప్రకటనటంతోపాటు ఈ అంశాలన్నింటిని పార్టి నిబంధనావళిలో చేర్చటం తీవ్ర అభ్యంతరకర విషయమని పొలిట్ బ్యూరో పేర్కొన్నది

విజ్ఞానశాస్త్రం, మార్క్సిజం, గ్రామవిప్లవపై కేంద్రీకృత ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై నిర్మించిన కమ్యూనిస్టుపార్టీకి ఈ చర్య తగదని, "విశ్వాసంపై ఏర్పాటయిన సంస్థ" పార్టీలను ఈ చర్య నిరోధించునని

[మిగతా 5 వ పేజీలో]

బాపట్లతాలూకా నీలాయపాలెం శివారు "సంగం" గ్రామంలో వరదకు మరణించినవారి శవాలు కొంతదూరం ప్రవాహంలో కొట్టుకుపోయి అడివి తుమ్మచెట్లకు చిక్కుకున్నాయి

విజయవాడ ఆల్డర్‌మన్ అభ్యర్థులు

విజయవాడ, మే 28

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్‌కు ఎన్నుకోవలసిన 3 ఆల్డర్‌మన్ స్థానాలకు దిగువ అనుగుణ అభ్యర్థులు చేసిన నామినేషన్లను నేడు విజయవాడ మునిసిపల్ సెక్రటరీ పరిశీలించి ఆమోదించారు.

పట్టణ అభివృద్ధి సమితి తరపున : (1) శ్రీ కొత్తపల్లి శ్రీనివాసమూర్తి, (2) శ్రీ ఉప్పులపాటి రామచంద్రరాజు, (3) శ్రీ టి. వెంకటేశ్వరరావు.

కాంగ్రెస్ తరపున : (1) శ్రీ గొట్టిముక్కల సూర్యనారాయణ, (2) శ్రీ కుంచేపు సత్యనారాయణ, (3) కంభంపాటి పట్టాభివర్ధనరావు. ఎన్నికలు జూన్ 2వ తేదీన జరుగుతాయి.

ఆల్డర్‌మన్ ఎన్నికలలో ఎన్నికైన కౌన్సిలర్లతోపాటు, ఇద్దరు శాసనసభ్యులు, ఒక యం. యల్. సి. (అందరూ కాంగ్రెస్‌వారే) కూడా ఓటింగులో పాల్గొంటారు.

జనసంఘంతో చర్చకు బి. కె. డి. తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 28

స్వతంత్ర, జనసంఘ్, బి. కె. డి. పార్టీలు విలీనమయ్యే సమస్యపై "సంతృప్తికరమైన" చర్చలు జరిగినట్లు 36 గంటల్లోనే ఇకముందు జరిగే చర్చలనుండి జనసంఘ్‌ను బహిష్కరించాలని బి. కె. డి. నిర్ణయించింది.

ఈ విషయాన్ని బి.కె.డి. చైర్మన్ శ్రీ చరణ్‌సింగ్ తెలియజేస్తూ. స్వతంత్రపార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీలతో సంప్రదింపులు కొనసాగుతాయని అన్నారు.

హైద్రాబాద్‌లో వెయ్యిమంది ఉస్మానియా విద్యార్థుల ప్రదర్శన

తక్షణం కాలేజీలు తెరువాలని డిమాండ్

హైద్రాబాద్, మే 28

తక్షణం కళాశాలలన్నీ తెరవాలని, పరీక్షలు నిర్వహించాలని డిమాండుచేస్తూ, వెయ్యిమంది ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు, జంటనగరాలలోని ఇతర అనుబంధ కళాశాలల విద్యార్థులు నేడు లేడీ హైదరాబాద్ క్లబ్ నుంచి ఉస్మానియాయూనివర్శిటీ ఆవరణ వరకూ అరమైలుపొడుగున ప్రదర్శన జరిపారు.

విద్యార్థులంతా పరీక్షలు బహిష్కరిస్తున్నారని, ప్రత్యేక తెలంగాణావాదం సృష్టించిన అభిప్రాయం, నేడు విద్యార్థులు, ఎంతో కలుషితంగా, శాంతియుతంగా ప్రదర్శన జరపడంతో మటుమాయంవలయింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో ఆంధ్రమహావిద్యాలయసాయంకళాశాలవిద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ సదానంద, వైస్ చాన్సలర్‌కు ఒక మెమోరాండం సమర్పించారు. విద్యార్థులలో ఎక్కువభాగం పరీక్షలు రాయడానికి ఇష్టపడుతున్నారని, కనుక వెంటనే పరీక్షలు జరపాలని మెమోరాండంలో పేర్కొన్నారు.

నారాయణగూడా కూడలిలో ప్రదర్శనను

(మిగతా 2 వ పేజీలో)

గుంటూరు జిల్లాలో

లక్షా యాభై వేల యిండ్లు నేలమట్టం

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, మే 28

గుంటూరుజిల్లాలో ఇటీవల సంభవించిన తుపానువల్ల ఒకలక్షా యాభైవేల పక్కా, పూరియిండ్లు కూలిపోయాయని యిండ్లను కోల్పోయినవారికి ప్రభుత్వం రెండురోజులలో ఆర్థిక సహాయం చేస్తుందని నేడు నర్సరావుపేటలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పత్రికలవారికి చెప్పారు.

తుపాను తరువాత పదిరోజులకు కూడా యింకా కొన్ని గ్రామాల్లో అరుఅడుగులనీరు వున్నది. రొంపేరు మురుగు కాలువను సముద్రంలో కలిపే పథకాన్ని ఈ సంవత్సరమే ప్రభుత్వం చేపడుతుందనీ, వేటపాలెం వద్ద కుంచేరు రెగ్యులేటరు తలుపులు తొలగిస్తామని, ఈవిషయమై ప్రభుత్వం యింజనీర్లు సంప్రతిస్తున్నారని ఆయనఅన్నారు.

రెండు రోజులుగా ముఖ్యమంత్రి రేపల్లె, తెనాలి, బాపట్ల, నర్సరావుపేట తాలూకాలలో తుపానుకు గురైన కొన్ని ప్రాంతాలనే చూడగలిగాడు.

తుపానువల్ల వేలాది తాడిచెట్లు, యితర వృక్షాలు కూలిపోయాయి. తుపాను బాధితులకు విరిబిగా సాయం చేస్తామని ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. అనేక ప్రాంతాలలో భోజన సదుపాయాలు ఏర్పాటుచేసింది. భోజన సదుపాయాలు కల్పించడంలో అనధికారులు, ప్రజా సంస్థలు తోడ్పడుతున్నాయి.

తుపానులో మరణించినవారి కుటుంబాలకు ఆస్తులు కోల్పోయినవారికి ముఖ్యమంత్రి సానుభూతిని ప్రకటించారు. ముఖ్యమంత్రి వెంట పర్యటనలో రెవిన్యూ లోడ్డ

[మిగతా 2 వ పేజీలో]

యూనియన్ల ఫిర్యాదుపట్ల ముఖ్యమంత్రి నిర్లక్ష్యం

వేటపాలెం, మే 28

తుపాను బాధితుల కష్టనష్టాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని యిక్కడికి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి దర్శన భాగ్యం కొందరు ఆశపెట్టుకున్న యానాది వారికి అతికష్టంమీద లభ్యమైంది.

ముఖ్యమంత్రిని కలుసుకొని తమ గోడు చెప్పుకుందామని ప్రయత్నించిన 90 యానాది కుటుంబాల వారిని పోలీసులు అడ్డగించారు.

మధ్యాహ్నం 1-15 గంటలకు అతికష్టం మీద వారు ముఖ్యమంత్రిని కలుసుకొని అధికారులు తమకు న్యాయం యివ్వటం లేదని ఫిర్యాదు చేశారు కనీసం ప్రక్కనున్న అధికారులతో నైనా ఈ విషయం విచారించమంటా ముఖ్యమంత్రి కిమ్మనకుండా కారులో వెళ్ళిపోయారు.

శ్రీ అక్కినేని రజతోత్సవ కమిటీచే

వరద బాధితులకు రు.50 వేలు విరాళం

విజయవాడ, మే 28

వరద బాధితుల సహాయనిధికి శ్రీ అక్కినేని తరఫున రు. 50,000 యివ్వాలని అక్కినేని నాగేశ్వరరావు చలనచిత్ర జీవిత రజతోత్సవ సన్మాన కమిటీ కార్యవర్గం నిర్ణయించింది.

కార్యవర్గ సమావేశం మే 27 వ తేదీన మద్రాసులో జరిగింది.

శ్రీ నాగేశ్వరరావు చలనచిత్ర రజతోత్సవం సందర్భంగా ఇచ్చి చేయాలనున్న రు. 50 000 లను వరదబాధితులకు సమానంగా యివ్వవలసిందిగా శ్రీ అక్కినేని సూచించారు. ఈ చర్య తనను ఎంతో గౌరవించినట్లేనని ఆయన అన్నారు.

తనను ఆదరించి, అభిమానించి ఉన్నతుణ్ణిచేసిన ప్రజలను ఆదుకోవటం తన బాధ్యతని శ్రీ అక్కినేని పేర్కొన్నారు.

శ్రీ నాగేశ్వరరావుచేసిన సూచనను కార్యవర్గం ఆమోదించింది. ఈ మొత్తాన్ని కార్యవర్గం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ

[మిగతా 2 వ పేజీలో]

గ్యారేజీలో 11 కార్లు దగ్ధం

గుంటూరులో

గుంటూరు, మే 28

ఒక్కడి సాంబశివపేట రెండవలైనులో వున్న అబ్దుల్లాబేగ్‌గ్యారేజీలోనేటి ధ్యాహ్నం 1½ గంటలకు ఎలక్ట్రిక్ కటవుట్ వైర్ షార్టేజీ వల్ల ప్రక్కనున్న పెట్రోలు అంటుకొని మంటలు వ్యాపించి 11 కారులు ధ్వంసమైనాయి.

ఇందులో ఆరు అంబాసిడర్ కారులు, ఒకటి వాన్‌గార్డు, రెండు జీపులు, మిగతా రెండు యితరకార్లు వున్నాయి.

నష్టం రు. 2 లక్షలు వుంటుందని అంచనా.

మంటలు సాయంత్రం 5 గంటలకు అగ్నిమాపక దళాలు అదుపులో పెట్టగలిగాయి.

పాక్‌లో ఎన్నికల కమిషన్ రద్దు

ప్రజాస్వామ్యానికి యాహ్యాఖాన్ సలాం

న్యూఢిల్లీ, మే 28

పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ తన దేశంలో ఎన్నికల కమిషన్‌ను రద్దు చేశాడు.

ఈ నిర్ణయం తీసుకోవడంతో యాహ్యాఖాన్ ప్రజాస్వామ్యానికి సలాం కొట్టినట్లేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మార్షల్ లా నిర్వహణాధికారిగా పదవీ స్వీకారం చేసి, వారం తిరక్కుండా తనను తాను అధ్యక్షునిగా ప్రకటించుకున్న యాహ్యాఖాన్ యిప్పుడిలా ఎన్నికల కమిషన్‌ను రద్దు చెయ్యడంతో, ప్రజాస్వామ్యాన్ని తిరిగి నెలకొల్పుతానని అదిలో చేసిన వాగ్దానాలకు చెల్లు చీటీ యివ్వినట్లే.

ఎన్నికల నిర్వహణ యంత్రాంగం కనుమరుగు కాగానే, యాహ్యాఖాన్ దేశపు నియంతగా తనను తాను ప్రకటించుకోవటంలో జుల్లో పని అని పరిశీలకులంటున్నారు.

ఎన్నికల కమిషన్‌లోని తాత్కాలిక ఉద్యోగులకు ఉద్వాసన నోటీసులు అందచెయ్యబడ్డాయనీ, పర్మనెంట్ ఉద్యోగులను తమ తమ పూర్వపు డిపార్టుమెంటుల్లో జేరమని ఉత్తర్వులు జారీ చెయ్యబడ్డాయనీ తెలుస్తోంది.

పూర్వాధ్యక్షుడు అయూబ్‌ఖాన్ 1962 లో పాక్ రాజ్యాంగ ప్రణాళికను ప్రకటించిన సందర్భంగా ఈ ఎన్నికల కమిషన్ ఏర్పాటు చెయ్యబడింది.

వడదెబ్బకు 43 మంది మృతి

రాయపూర్‌లో ఉష్ణోగ్రత 118 ఫారన్ హీట్ డిగ్రీలు

న్యూఢిల్లీ, మే 28

దేశంలోని వివిధ ప్రాంతాల్లో వడదెబ్బకు యింతవరకు 43 మంది మరణించినట్లు తెలియవచ్చింది. నిన్న రాయపూర్‌లో ఉష్ణోగ్రత 118 ఫారన్ హీట్‌కు పెరిగింది

ఉత్తర ప్రదేశ్‌లోని దూన్సి జిల్లాలోనే నిన్నటి వరకు 23 మంది మరణించారు. వడదెబ్బ తాకిన 108 మందిని ఆసుపత్రులలో చేర్చారు.

బుందెల్‌ఖండ్ ప్రాంతంలో ఉష్ణోగ్రత 117 ఫారన్ హీట్‌కు పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో గ్రామ నీరు 50 పైసలకు అమ్ముచున్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడలో 28 వ తేదీన అత్యధిక ఉష్ణోగ్రత 110.12 ఫారన్ హీట్ డిగ్రీలు.

విశాలాంధ్ర ప్రజానీకానికి

వినయ పూర్వక విజ్ఞాపన

నటసమ్రాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి చలన చిత్ర జీవిత రజతోత్సవాలను మహదానందకరంగా జరపటానికి, ఒక కమిటీ ఏర్పడిన సంగతి సర్వులకు విదితమే. అయితే ఇటీవల విశాలాంధ్రలో పలుప్రాంతాలు దుర్భర జల ప్రళయానికి లోనై, ప్రజా జీవితం బీభత్సపూరితమైనది.

ఇలాంటి హృదయవిదారక సమయంలో శ్రీ నాగేశ్వరరావుగారు రజతోత్సవాలను, ప్రస్తుతం విరమించవలసినదిగాను ఈ ఉత్సవాలకు వెచ్చించవలసిన యావత్తు ద్రవ్యాన్ని ఈ కష్ట సమయంలో ప్రజాసేవకై వినియోగించవలసినదిగా కమిటీ వారిని కోరినారు.

నటసమ్రాట్ అభిష్టాన్ని పాటిస్తూ మేము వెచ్చించవలసిన 50 వేల రూపాయలు విపత్తు బాధితుల సహాయార్థం ఉపయోగించటానికి అతిత్వరలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారికి అందజేయనున్నాము.

అక్కినేని వారి చలనచిత్ర జీవిత రజతోత్సవాన్ని ఇప్పుడు జరుపలేకపోయినందుకు ఎంత విచారిస్తున్నామో, ఆ ద్రవ్యం ప్రజాశ్రేయస్సుకు సమర్పించగలుగుతున్నందుకు మరింత సంతోషిస్తున్నామని సవినయంగా మనవి చేస్తున్నాము.

ఇట్లు

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు

చలనచిత్ర జీవిత రజతోత్సవ కమిటీ

ఒంగోలు తాలూకా పమిడిపాడు గ్రామంలో కూలిపోయిన పొగాకు బ్యారన్లు

కర్నూలు జిల్లాలో నాటుబాంబులు స్వాధీనం

కర్నూలు, మే 27

కర్నూలుజిల్లా పత్తికొండకు వెళ్ళుచున్నవారికి వెంటనే ఒకవ్యక్తిని మే 21 నాడు కర్నూలు పోలీసులు అరెస్టు చేసారు. అతనివద్దనున్నవి దగ్గర వున్న నెంబరు గల బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

ఇటువంటి పేలుడు పదార్థాల బట్టం క్రింద పోలీసులు ఇలా నంద్యాలలో ఇంతవిపై కేసు నమోదు చేశారు. ఒక కర్నూలు శాసన సభ్యుడిని గాని దాడులు వివరదానికి వీటిని తయారు చేసినట్లు ఆ వ్యక్తి పోలీసులకు చెప్పాడు.

ప్రకటన

ఇందు మూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునదేమనగా:

కడపజిల్లా సిద్ధవటం తాలూకా మరుకొండ గ్రామం పోలిశెట్టి రామ సుబ్బారెడ్డి S/o వీరారెడ్డి.

1. బోయిళ్ళ రామకృష్ణారెడ్డి.
2. బోయిళ్ళ వీరారెడ్డి యీ ఇరువురు నైజీరియన్ సంబంధపరత్వ తాతగారైన యెద్దుల వేంకట సుబ్బారెడ్డి తెలిపిన వివరములనగా: పై తెలియజేయబడిన మైనర్ తండ్రి రామసుబ్బారెడ్డి దుర్వినియోగపరుడై ప్రాగుడు. అందుచే అంతరచూరెని ఎవ్వరికీ తెలియకుండా ఆస్తిని వారిధీనం చేసి ప్రదర్శిస్తుంటినందున నా మనుమడు మైనర్లు ఆస్తిని దాన, విక్రయములు, దానము, ఆయకములు, తెల్లనేరవని యెల్లరకు ఇందు మూలముగా వ్రతికా ప్రకటనద్వారా తెలియజేయడమైనది.

యెద్దుల వెంకటు సుబ్బారెడ్డి

21—5—69.

ఆహారధాన్యాల దిగుమతి తప్పదట

కేంద్ర ఆహారమంత్రి వాదన

కీహూ, మే 27

దేశంలో ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా ఎదుర్కోడానికి వీలుగా, అత్యవసర ఆహార నిలవలను ఏర్పాటు చేయవలసి వున్నదనీ, యీ సంవత్సరం హెచ్చు పంటలు పండినా విదేశాలనుండి ఆహార దిగుమతులకు స్వస్తి చెప్పేవి లేదనీ కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఈ సంవత్సరం మంచి పంటలు పండినా దృష్ట్యా, ఆహార ధాన్యాల దిగుమతులు నిలిపివేస్తారా? అని ప్రశ్నించగా మంత్రి పై సమాధానం చెప్పారు.

దక్కినదానికి కంట్రోలు ఎత్తివేసి, స్వేచ్ఛా విపణికి దాన్ని వదిలిపెడతారా? అని ప్రశ్నించగా ఫ్రీగా కంట్రోలు రద్దుచేయడం తప్ప విధానం రాదని అన్నారు. పాక్షిక కంట్రోలు విజయవంతం మైందనీ, అందువల్ల బహిరంగ మార్కెట్టులో కిలో దక్కెడు రు. 4.50 నుండి 2.50 కి తగ్గిందనీ అన్నారు.

ఆహారధాన్యాల పంట పొలాల విస్తీర్ణాన్ని వాణిజ్యపంటలు ఆక్రమిస్తున్నట్లు మీరు భావించడం లేదా?

మంత్రి: నాకు గణనీయమైన మార్పు కనిపించడంలేదు.

ప్ర: రుతుపవనాల దయాదాక్షిణ్యాలపై భారత వ్యవసాయం ఆధారపడేట్లు మీరు చేస్తారా? కృత్రిమనీటి వనరుల పెంచే విషయం మీరు ఆలోచిస్తున్నారా?

మంత్రి: కృత్రిమ వర్షం విలువైనదే, కాని అందుకు ఎక్కువ వ్యయం అవుతుంది. భారతకు అది విలాసం, అంతేగాదు. మన భూములు సాగుకు తగినంత మార్పుజరపనిది వుంది. అందువేత మనం కృత్రిమ వర్షాల పాడైపోతుందన్నారు.

ఈ సంవత్సరం మంచి పంటలు పండినా కోసం ప్రభుత్వానికి ఇవ్వవలసిందే.

ప్రశ్న: హామీ యివ్వబడిన ధరకు మీరు వరి ధాన్యాలను కొనుగోలు చేయలేకపోతే రైతులు ఎలా బతకాలం చేయిస్తారని?

మంత్రి: ప్రస్తుతం నేలంలోని సాధారణ ధరకన్నా 27 శాతానికి మా తరం నిర్ణీత పరిధుల సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇంకా 73 శాతం మందికి నిర్ణీత పరిధుల సౌకర్యాలు ఏర్పాటుచేయాలి. దేశ ఆర్థిక పరిస్థితులన్నీ అందుకు చాలాకాలం పడుతుంది.

విద్యార్థుల ప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

విద్యున్నం చేయడానికి ప్రత్యేక తెలంగాణా వాదులు ప్రదర్శకులపై రాళ్ళు విసిరారు. కాని ఎంతో కట్టుదిట్టంగా పోలీసు కాపలా ఉండటంతో వారి ఆటలు సాగలేదు.

టాగూర్ ఆడిటోరియంలో శ్రీ సదానంద మాట్లాడుతూ, ఇక్కడవున్న విద్యార్థులలో రాజకీయ భిన్నాభిప్రాయాలున్నా, విద్యార్థులంతా పరీక్షలు రాయడానికిఎంతో ఆతృతగా ఉన్నారని, లేకపోతే ఒక సంవత్సరమంతా పుండి. అందువేత మనం కృత్రిమ వర్షాల పాడైపోతుందన్నారు.

విద్యార్థులంతా సమైక్యంగా వుండాలని, అప్రజాస్వామికమైన రాజకీయ చేష్టలు విరమించాలని విద్యార్థులు కోరుకోకూడదని విజ్ఞప్తిచేశారు.

తరగతులు ప్రారంభించాలని. పరీక్షలు జరపాలని విద్యార్థులుకనుంత తాము ముందుకు రావడాన్ని వైస్-చాన్సలర్ శ్రీ రావాడ సత్యనారాయణ అభినందిస్తూ అనుసరిస్తున్న ప్రకారం కళాశాలలు తెరవడం జరుగుతుందని తరగతులు ఒక నెల్లాళ్ళు జరిగిన తరువాత, చివరకు ఒక్కవిద్యార్థి పరీక్షలు రాస్తానన్నా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక విద్యార్థిరైనా పరీక్షలు వ్రాయడం వైస్ ఛాన్సలర్‌గా నా విధి అన్నారు శ్రీ రావాడ.

పరీక్షలు బహిష్కరించాలన్న ప్రత్యేక తెలంగాణా వాదులు ప్రస్తావిస్తూ మిమ్మల్ని వ్యతిరేకించిన వారందరు దోషులనుకోవద్దు, మనమంతా తెలంగాణా ప్రజలమందిని కాంక్షిస్తామన్నారు.

టాగూర్ ఆడిటోరియంలంతా విద్యార్థులతో కిక్కిరిసి పోయింది.

ప్లేకార్డులపై ఈ కింది వినాదాలున్నాయి. "మాకు పరీక్షలు కావాలి. కాలేజీలు తెరవాలి పాఠశాలల జరిగేంతటి కొట్టాలి. మాకు ఉపాధ్యాయుల సహకారం కావాలి."

50 వేలు విరాళం

(1 వ పేజీ తరువాయి)

బ్రహ్మానందరెడ్డికి అందచేస్తుంది.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గొరవం చేయడం తలపెట్టిన వన్నాలోత్సవాలను రజతోత్సవ కమిటీ కార్యవర్గం ప్రస్తుతానికి వాయిదా వేసింది.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మేడమీద స్కూలర్ సిపేరు ఉండేందుకు వెంకటేశ్వర యూనివర్సిటీకి రు. 25,000 యివ్వాలని కమిటీ గతంలో నిర్ణయించినవిషయం పాఠకులందు విదితమే. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలోకూడా స్కాలర్‌షిప్‌లు ఇచ్చేందుకు శ్రీ నాగేశ్వరరావు తనంతట తాను ముందుకు వచ్చిన విషయం పాఠకులకు విదితమే. ఈ మొత్తాలు నాగేశ్వరరావు రెండు యూనివర్సిటీల వైస్-ఛాన్సలర్లకు అందచేస్తారు.

శ్రీ అక్కినేని ఆంధ్రప్రదేశ్ వరద బాధితుల సహాయానికి ఇటీవలే రు. 10,000 విరాళంయిచ్చినవిషయం కాకినాడలకు విదితమే.

శ్రీ భాస్కరరావుచే రు. 1001 విరాళం

ఆంధ్రప్రదేశ్ తుఫాన్ బాధితుల సహాయార్థం తెలుగుదేశం ప్రచార శాఖ శ్రీ తెలుగు భాస్కరరావు రు. 1001 చెప్పున అందచేయడమైనది. బాధితుల సహాయార్థం వినియోగించబడుతుంది.

నగరంలో నేటి సినిమాలు

శ్రీనివాసమహాల్	మాతృదేవత
సరస్వతి	పిచ్చితనటుంబం
రాజమహల్	బంగారు పాపలు
మారుతి	అక్షరాలు అంతస్తులు
శ్రీకృష్ణమహల్	షుతరంగ్
లీలా	ఆర్ ఎస్ ఎస్
నవరంగ్	డాక్టర్ నో
బైకాంబ్	అర్ధరాత్రి
లక్ష్మి	బొమ్మలు చిన్నవి కథ
మహేశ్వరి	[illegible]
శ్రీ దుర్గాకళామందిరం	[illegible]
అలంకార్	[illegible]
రామా	[illegible]
టాకీస్	[illegible]
విజయా	[illegible]
దుర్గాకమల్ (పటమట)	[illegible]

సూడాన్ ప్రభుత్వ మార్పు ప్రగతి శక్తులకు బలం

(విశాలాంధ్ర విలేకరి)

మాస్కో, మే 27

సూడాన్‌లో ప్రజాస్వామ్య పరమైన మార్పు ప్రగతిశీల శక్తులకు, ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులకు, ఇస్రాయేలీ దురాక్రమణకు వ్యతిరేకంగా అరబ్ ప్రజల పోరాటాన్ని పటిష్టపరచ మొదలుపెడుతుందని సోవియట్ వర్గశీలురు భావిస్తున్నారు.

సూడాన్ ప్రధాన ప్రధానులు కొందరు కమ్యూనిస్టులు. ప్రగతిశీల శక్తులతో మారిన అధ్యక్షులు గల ప్రగతిశీలుడు నాయకత్వాన వుంది. క్రొత్త ప్రభుత్వం తన అధికారాన్ని స్థిరపరచుకున్న పక్షంలో ప్రగతిశీల అరబ్ రాష్ట్రాలతో ప్రత్యేకించి అక్కడకల్ రిపబ్లిక్‌తో, సన్నిహిత మైత్రిని, పోషిస్తుంది దేశాలతో మైత్రి, సహకారం, ఆర్థిక సంబంధాలను మెరుగుపరచే విధానాన్ని అనుసరిస్తుంది.

తమ ప్రభుత్వం సైనిక పాలనలతో సంబంధం లేనిదనీ ఆర్థిక విధానాన్ని అనుసరిస్తుందని సూడాన్ ప్రధాని మొదటిసారిగా తెలిపారు. దేశీయ విధానంలో సమాజవాద సంస్థ ప్రధానాలకి విదేశీ పెట్టుబడి పోటీకి స్వస్తి చెప్పనున్నది ప్రభుత్వ రంగ ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని క్రొత్త ప్రభుత్వం కోరుకుంటున్నది.

గరంలో శ్రీవనస్థాలను గురించిన సూడాన్ కమ్యూనిస్టుపార్టీ యిచ్చిన అభిప్రాయం కమ్యూనిస్టుపార్టీ యిచ్చిన అభిప్రాయం ప్రధానంగా సమ్యక్సాత్మక పద్ధతులు. అంతా సవ్యంగా జరిగితేనే సూడాన్ దారియ ప్రజాస్వామ్య పంథాను చేపట్టగలదు.

విప్లవసమితి ప్రభుత్వాన్ని చేజిక్కించుకోవడం సుసాధ్యం. ఆధునికాలపు సాంప్రదాయాలు శక్తులను గట్టి దెబ్బ అని ఇక్కడ అభిప్రాయపడుతున్నారు. ప్రగతిశీల పాలనను దెబ్బతీయడానికి సాంప్రదాయవాదులు ఏమైనా చేస్తారు. అందుకని స్వదేశీ, విదేశీ అభివృద్ధినిరోధకులను ఓడించడానికి సూడాన్ ప్రభుత్వానికి అత్యంత నిశిత అవగాహన వుంది.

ముఖ్యమంత్రి గుంటూరుజిల్లా పర్యటన ముగింపు

విజయవాడ, మే 28

రేపు మే 27, 28 తేదీలలో గుంటూరు జిల్లాలో జరపనున్న పర్యటన ముగింపులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటిరాత్రి 8 గంటలకు విజయవాడ చేరుకున్నారు. (వి. వి.)

కృష్ణాజిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేడే

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 28

కృష్ణాజిల్లాలో జరపనున్న పర్యటనలో ప్రధాన ప్రాంతాలలో 29, 30 తేదీలలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటన ఈ క్రింది విధంగా ఉంటుందని జిల్లాకలెక్టర్ తెలియచేశారు.

29 వ (గురువారం) ఉదయం 7.30 కు విజయవాడనుండి బయలుదేరి గం. 8.15 కి ఉయ్యూరు చేరుతారు. అక్కడనుండి గం 8.15 కి బయలుదేరి 9 గంటలకు తిరువిళ్ళ చేరుతారు. 10 గంటలకు బయలుదేరి 10.40 కు బందరు చేరతారు. బందరునుండి 11 గంటలకి బయలుదేరుదునికి పల్లిమీదుగా 12 గంటలకు కైకలూరు చేరతారు. 12.30 కు కైకలూరు నుండి బయలుదేరి పోలుకొండ మీదుగా మధ్యాహ్నం 1.30 కు గుడివాడకు చేరుకుంటారు. గుడివాడ జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో భోజనం, విశ్రాంతి కొనసాగుతాయి.

తిరిగి సాయంత్రం 4.30 కు జనార్దనపురం, బుద్ధపేరు పైనున్న వుట్టగుంటలో పర్యటించిన తరువాత తిరిగి బయలుదేరి సాయంత్రం 6 గంటలకు విజయవాడ చేరుకుంటారు.

30 వ తేదీన [శుక్రవారం] ఉదయం 7.30 నుండి 9.30 వరకు విజయవాడ పట్టణంలో పరదవల్ల దెబ్బతిన్న ప్రాంతాలు చూస్తారు. 10 నుండి 12.30 వరకు, బుడమేరుకు కొట్టుకొని వచ్చిన వారిపద్ద పడిన గండ్లను పర్యవేక్షిస్తారు. 1.30 కు గన్నవరం విమానాశ్రయానికి వెళతారు.

కృష్ణాజిల్లాలో ఇండ్ల నేల పట్టాలు

(1 వ పేజీ తరువాయి)

మంత్రులు శ్రీ ఆర్. వెంకటరావు, పి. పుల్లారెడ్డి, శ్రీ వి. సింగయ్యగారు, డి. ఆర్. వి. శ్రీ పద్మనాభం, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చేబ్రోలు నాగేశ్వరరావు, ఆయాప్రాంతాల నాయకులు, సంబంధిత జిల్లా అధ్యక్షులు వున్నారు.

చీరాలలో

సుమారు దాదాపు గోడు వినిపించుతూ పరిపరి విధాలుగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమర్పించిన ప్రజలు, పట్టణ ప్రజలు, రైతులు, కౌలుదారులు, ఇళ్ళ పట్టాలు అడిగారు.

అసంతృప్తంగా వున్న కేంద్రసహాయం

పార్టీ సభలో ముఖ్యమంత్రి చెల్లడి

బాపట్ల, మే 27

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని తుఫాను బాధితులను ఆదుకునేందుకు ఎంతవరకు సహాయం చేస్తుందో తెలియదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఉదార మైబరితో సహాయం చేయవలసిందిగా శ్రీ రెడ్డి మైమరచి, కుదాను బాధిత రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇటీవల సంభవించిన వరదల వల్ల ఉత్పన్నమైన వివిధ సమస్యలను ప్రభుత్వం ఆర్థంచేసుకున్నదని అన్నారు. బాధితులు కష్టాలు తొలగించేందుకు వీలయినంత సహాయం ప్రభుత్వం చేస్తుందని శ్రీ రెడ్డి హామీ యిచ్చారు.

పశ్చిమ డెల్టా ప్రాంతాలనుండి ప్రవహించే బకింగ్‌హామ్ కాల్వకు పడిన గండ్ల రిపేరింగ్‌కు ప్రాధాన్యత యివ్వబడుతుందని ఆయన అన్నారు. ఉదితంగా పశుగ్రాసం పరపరాచేయటం చాకడిపోలు తెరవటం, ధన రూపంలో సహాయం యివ్వటం మొదలయిన సహాయకకార్యక్రమాలు తీసుకోవటం జరుగుతుంది. గుంటూరుజిల్లాలో 22 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఆహార కార్పొరేషన్ అంగీకరించిందని ముఖ్యమంత్రి తెలియచేశారు.

మిర్చి కమిటీ సిఫార్సుల ప్రకారం కృష్ణా, దెల్లా ప్రాంతాల్లో డ్రైనేజి పథకం 6.5 సంవత్సరాల్లో పూర్తిచేయ బడగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కోవటంలో అధికారులకు సహాయ పడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

తరోజు ఉదయం విజయవాడ నుండి తెనాలి వచ్చిన ముఖ్యమంత్రి అనేక గ్రామాలలో పర్యటించారు. తెనాలి - చినపల్లి మధ్య అనేక ఆరటి, తమలపాకు తోటలు పడిపోయిన దృశ్యాలను ముఖ్యమంత్రి వెంట వెళ్ళిన పత్రికా విలేకరులు గమనించారు.

అప్పికట్ల గ్రామంలో దాదాపు 100 కుటుంబాలు రైల్వే స్టేషన్‌లో తమ సంసారాలను కొనసాగిస్తున్నాయి.

రు. లక్షవిరాళం

తుఫాన్ బాధితులకు తిరుపతి దేవస్థానంచే

తిరుపతి, మే 28

తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను, వరదబాధితుల సహాయార్థమై లక్షరూపాయలు మంజూరుచేసింది. ఈ సహాయం వస్త్రాల రూపంలోవుంటుంది. బోర్డు సమావేశానికి శ్రీ జి. సి. వెంకన్న అధ్యక్షత వహించారు.

నిర్బంధశిబిరాల్లో చైనీయులచే మైనారిటీ జాతీయులపై చిత్రహింస

మాస్కో, మే 28.

చైనీయులు తమదేశంలోని అల్పసంఖ్యాక జాతుల ప్రజలను నిర్బంధ శిబిరాల్లోకి తోలి, వారిని సమూలంగా మట్టుపెడుతున్నారు. ఈ విధ్వంసకాండ ఆనాటి హిట్లరు జర్మనీ అవలంబించిన యూదుజాతీయ హత్యాకాండను పోలి వుందని సోవియట్ పత్రికలు పేర్కొన్నాయి.

లిబెట్టు, ఇన్నర్ మంగోలియా, సింకియాంగ్ తదితర ప్రాంతాల్లో మైనారిటీజాతి తిరుగుబాటు అత్యంత విషాదకరంగా వున్నాయని రూపాస్తత్వ వ్యవహారాల అధ్యయన సంస్థ సభ్యుడైన జి. కలిమోవ్ రాసిన వ్యాసాలు పేర్కొన్నాయి.

బలవంతపు వెళ్ళిళ్ళు

అల్పసంఖ్యాక జాతులుండే ప్రాంతాల్లో మైనారిటీ ప్రజలను నిర్బంధ శిబిరాల్లోకి తోలి, వారిని సమూలంగా మట్టుపెడుతున్నారు. ఈ విధ్వంసకాండ ఆనాటి హిట్లరు జర్మనీ అవలంబించిన యూదుజాతీయ హత్యాకాండను పోలి వుందని సోవియట్ పత్రికలు పేర్కొన్నాయి.

లిబెట్టు, ఇన్నర్ మంగోలియా, సింకియాంగ్ తదితర ప్రాంతాల్లో మైనారిటీజాతి తిరుగుబాటు అత్యంత విషాదకరంగా వున్నాయని రూపాస్తత్వ వ్యవహారాల అధ్యయన సంస్థ సభ్యుడైన జి. కలిమోవ్ రాసిన వ్యాసాలు పేర్కొన్నాయి.

బలవంతపు వెళ్ళిళ్ళు

అల్పసంఖ్యాక జాతులుండే ప్రాంతాల్లో చైనీయులను తీసుకువచ్చి వివాహాలు చేయడం వల్ల జాతులు అంతరించిపోతున్నాయి. మైనారిటీ జాతులకు చెందిన పాత్ర కార్యకర్తలు పాలనీయులకే కాక, ఉరుకుట్టేసినవారున్నారు.

జాతీయ ప్రాంతాల్లో నిర్బంధ శిబిరాలు

మైనారిటీ జాతుల ప్రాంతాల్లో అమలుగలుగు నిర్బంధ శిబిరాల్లోనికి చెయ్యబడ్డాయనీ, బాధితులు ప్రతి ఒకరూ పోలీసు పదులు, వందలు, వేలాదిగా మైనారిటీ జాతీయులు ప్రమాదగ్రస్తులనీ విదేశీ పరిశీలకులు తెలియజేస్తున్నారు.

అటువంటి శిబిరాల్లోని మందరూ నిశ్శబ్దంగా నిర్మూలింపబడడం సర్వసాధారణ్య విషయం.

చైనాలో మావోయిస్టుల జాతీయ దురహంకార విధాన ఫలితంగా నరమేధసాయుధ సంఘర్షణలు జరుగుతున్నాయి.

తిమింగల విధానం

చైనాలో 100 జాతులకు పైగా వున్నాయి. వారి సుమారుగా 6 కోట్ల మంది వుంటారు. జాతీయ విముక్తి, ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి కలిగి వుండాలని మైనారిటీల ఆశలు మావో యిస్టుల తిమింగల విధానంవల్ల అడియాసలైపోయాయి.

మైనారిటీల జాతీయ స్వయం నిర్ణయ హక్కును తిరస్కరిస్తున్నదాయి.

చైనాలో నేడు అమలులో ఉన్నయన్న జాతీయస్వయం నిర్ణయాధికారాలు, హక్కులు కూడా యిస్తుంది మైనారిటీలను ఆకర్షణపట్ట, రైతీయులు వారాసి తీర్పం చేసుకునేందుకు మనుగడ కూడ్రమేనని. వారిని సమైక్యం చెయ్యడానికి వింతదూరం కాదు.

సోవియట్ సరిహద్దులోని మైనారిటీ ప్రజలను 1969 నాటికంతా సోవియట్ యూనియన్‌కి తరలిస్తున్నట్లుగానే చైనీయులు ప్రకటిస్తూ వస్తున్నారనీ, అనేక సందర్భాల్లో గత్యంతరంలేక అలా తరలి వెళ్ళిపోతున్నవారిపై చైనీయులు వెనుకనుండి కాల్పులు జరిపారనీ ఇంతమందిని వెట్టి పడిన విదేశీయులు పేర్కొన్నాయి.

ఢిల్లీ జర్నలిస్టులు విజయవాడ రాక

తుఫానుబాధిత ప్రాంతాలలో పర్యటనసమిత్తం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 28

గుంటూరు తదితర ప్రాంతాలలో తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించుటకు వస్తున్న ఢిల్లీ జర్నలిస్టులు బృందం రేపు (29 వ తేదీ) రాత్రి 10 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. ఢిల్లీలోని వివిధ పత్రికలకుచెందిన 8 మంది జర్నలిస్టులు, ఇద్దరు ఫొటోగ్రాఫర్లు యీ బృందంలో ఉంటారు.

ఈ బృందం 30 వ తేదీన విజయవాడలో కొన్ని ప్రదేశాలు చూస్తారు. ఆ రోజే బయల్దేరి గుంటూరుజిల్లా పర్యటనకు వెళతారు.

అంధ్రకు మరిన్ని కేంద్ర నిధులు

వరదబాధితుల సహాయార్థమై

న్యూఢిల్లీ, మే 28

ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ బాధిత ప్రాంతాల్లో పునరావాస కార్యక్రమాలకు కేంద్రప్రభుత్వం మరిన్ని నిధులను కేటాయిస్తుందని ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తన పాదయాత్రని ప్రకటించారు. ఆంధ్రకు కేంద్రం రు. కోటి యివ్వడం ముందే మంజూరు చేసింది.

వరద బాధిత ప్రాంతాల్లో రైతులకు ఉచ్చాపీ మరిన్ని వంటవాళ్ళకి గాను రు. 6 కోట్లు కావాలని ఆంధ్రప్రదేశ్ కోరిందని రాష్ట్ర రివ్యూబోర్డు సభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి తెలిపారు.

6 లక్షల టన్నుల్లో వంట దెబ్బతిన్న ఫలితంగా రెండవ సంవత్సరంలోకి యీ సంవత్సరంరాష్ట్రం 3 లక్షల టన్నుల బియ్యాన్ని అమ్మలేకపోవచ్చునని ఆయన చెప్పారు.

భారత ఆహార కార్పొరేషన్ ఆధీనాలలో తడిసి, రంగుమారిన బియ్యానికి గిట్టుబాటుధర విషయంలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి సంప్రదింపులు జరుపుతున్నారు.

తెలంగాణా వాదుల సదస్సు వాయిదా

హైదరాబాద్, మే 28

ప్రత్యేక తెలంగాణా డిమాండును బలపర్చడానికి ఈ నెల 30వ తేదీన నాగర్‌కర్నూల్‌లో ఏర్పాటుచేసిన సదస్సు వాయిదా వేయడంని జానన మండలి సభ్యుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

పోలీసుకాల్పుల్లో 7గురు నక్సలైట్లు మృతి

విశాఖపట్నం, మే 28

శ్రీకాకుళంజిల్లా సోంపేట తాలూకా పాతకోట కొండల్లో పిన్న పోలీసులకు, నక్సలైట్లకు జరిగిన పోరాటంలో 7 గురు నక్సలైట్లు మరణించారు.

మరణించినవారిలో నక్సలైట్ నాయకుడు దాసిరెడ్డి అప్పలనాయుడు శ్రీ పంచాదార్యకృష్ణమూర్తి వారా వున్నారు.

ఈ ప్రాంతంలో పోలీసులు గత కొంత సాగిస్తున్న సంవత్సరంగా 30 మంది నక్సలైట్లు మరణించారు. ఇంకెవరు, ఇద్దరు పోలీసులతో దాడిచేసారని, పోలీసులు కాల్పులు జరిపగా 7 గురు మరణించారని వార్తలు తెలుపుతున్నాయి. మొత్తం నక్సలైట్లు అనుకున్నారు. పారిపోయారు.

స్థానిక దేశాలలోపాటు పోలీసులు చాలా రోజులుగా వనిచేస్తున్నారు. ఒక ఉపాధ్యాయుడు కూడా అదృశ్యమయ్యాడు.

పన్ను తిరిగి కాలంగు దాడులలో మొత్తం 12 మంది నక్సలైట్లు తరిమివేయబడ్డారు.

విశాఖ మేయర్ అభ్యర్థి సమ్మె విరమణ

విశాఖపట్నం, మే 28

గత 27 రోజులుగా సమ్మెచేస్తున్న హిందుస్థాన్ షిప్‌యార్డ్ కార్మికులు, నిర్బంధం ఎదుర్కొంటున్నారు. వారిలో ఇద్దరు ఆదివారం మధ్యాహ్నం పోలీసులు అరెస్టు చేసారు.

క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం ప్రారంభించిన వెంటనే సామాన్య కార్మికుల వ్యతిరేకంగా ఈ నెల ఒకటవ తేదీన సమ్మె ప్రారంభమైంది. (వి.వి)

కేంద్రంలో కాంగ్రెస్‌ను తొలగించడం సాధ్యమే

శ్రీ భూపేష్ పత్రికా గోష్ఠి

న్యూఢిల్లీ, మే 28

కేంద్రంలో కాంగ్రెస్‌ను గద్దెదించి, దాని స్థానంలో జాతీయ ప్రజాస్వామ్యపార్టీల సంయుక్తమైన అధికారాన్ని కైవసం చేసుకోవడం యీ నాడు ఆచరణ సాధ్యమైన లక్ష్యమని భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా నేడిక్కడ విలేకరుల సమావేశంలో చెప్పారు. పార్టీ మెంటులో 21 సీట్లు తగ్గితే చాలు, కాంగ్రెస్ పని గట్టిపోతుందని ఆయన వివరించారు.

వైకరంగాను, రాజీనామాగాను శిథిలమైపోయిన కాంగ్రెస్‌ను గద్దె దించడం యీ నాడు అవసరం. కనీస ఉమ్మడి కార్యక్రమ ప్రాతిపదికపై ఏర్పడిన జాతీయ, ప్రజాస్వామ్య పార్టీల బృహత్ సంయుక్త మోర్చాతో దీన్ని సాధించగలమని శ్రీ గుప్తా అన్నారు.

రాష్ట్రపతి పార్లమెంటు సార్వభౌమత్వాన్ని భంగపరిచారు

[illegible]

పార్లమెంటు బాధ్యతా రాహిత్యం

[illegible]

పాకిస్తాన్‌లో కోసిగిన్ పర్యటన

మే 30 న

న్యూఢిల్లీ, మే 28

పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ ఆహ్వానంపై సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ ఇస్లామాబాద్‌కు రావిల్పిండికి రాబోతున్నట్లు ఇస్లామాబాద్‌లో అధికారికంగా ప్రకటించబడింది.

ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు అంతర్జాతీయ సమస్యలపై అభిప్రాయాలను బదలాయించుకుంటారని తెలుస్తోంది. కోసిగిన్ ప్రస్తుతం అఫ్ఘనిస్తాన్‌లో పర్యటిస్తున్నారు.

పాక్ అధ్యక్షుని సోవియట్ పర్యటనకు తేదీ ఎప్పుడు నిర్ణయించబడలేదని తెలుస్తోంది.

2200 బీఘాల భూమి కౌలుకు

బెంగాల్ రైతులచే

కలకత్తా, మే 28

24 పరగణాల జిల్లాలో [illegible] 2200 బీఘాల భూమి [illegible] కౌలుకు [illegible] రైతులు [illegible] ప్రకటించారు.

[illegible] తెలియచేసారు.

నిర్బంధశిబిరాల్లో చైనీయులచే మైనారిటీ జాతీయులపై చిత్రహింస

మాస్కో, మే 28.

చైనీయులు తమదేశంలోని అల్పసంఖ్యాక జాతుల ప్రజలను నిర్బంధ శిబిరాల్లోకి తోలి, వారిని సమూలంగా మట్టుపెడుతున్నారు. ఈ విధ్వంసకాండ ఆనాటి హిట్లరు జర్మనీ అవలంబించిన యూదుజాతీయ హత్యాకాండను పోలి వుందని సోవియట్ పత్రికలు పేర్కొన్నాయి.

లిబెట్టు, ఇన్నర్ మంగోలియా, సింకియాంగ్ తదితర ప్రాంతాల్లో మైనారిటీజాతి తిరుగుబాటు అత్యంత విషాదకరంగా వున్నాయని రూపాస్తత్వ వ్యవహారాల అధ్యయన సంస్థ సభ్యుడైన జి. కలిమోవ్ రాసిన వ్యాసాలు పేర్కొన్నాయి.

బలవంతపు వెళ్ళిళ్ళు

అల్పసంఖ్యాక జాతులుండే ప్రాంతాల్లో చైనీయులను తీసుకువచ్చి వివాహాలు చేయడం వల్ల జాతులు అంతరించిపోతున్నాయి. మైనారిటీ జాతులకు చెందిన పాత్ర కార్యకర్తలు పాలనీయులకే కాక, ఉరుకుట్టేసినవారున్నారు.

జాతీయ ప్రాంతాల్లో నిర్బంధ శిబిరాలు

మైనారిటీ జాతుల ప్రాంతాల్లో అమలుగలుగు నిర్బంధ శిబిరాల్లోనికి చెయ్యబడ్డాయనీ, బాధితులు ప్రతి ఒకరూ పోలీసు పదులు, వందలు, వేలాదిగా మైనారిటీ జాతీయులు ప్రమాదగ్రస్తులనీ విదేశీ పరిశీలకులు తెలియజేస్తున్నారు.

అటువంటి శిబిరాల్లోని మందరూ నిశ్శబ్దంగా నిర్మూలింపబడడం సర్వసాధారణ్య విషయం.

చైనాలో మావోయిస్టుల జాతీయ దురహంకార విధాన ఫలితంగా నరమేధసాయుధ సంఘర్షణలు జరుగుతున్నాయి.

తిమింగల విధానం

చైనాలో 100 జాతులకు పైగా వున్నాయి. వారి సుమారుగా 6 కోట్ల మంది వుంటారు. జాతీయ విముక్తి, ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి కలిగి వుండాలని మైనారిటీల ఆశలు మావో యిస్టుల తిమింగల విధానంవల్ల అడియాసలైపోయాయి.

మైనారిటీల జాతీయ స్వయం నిర్ణయ హక్కును తిరస్కరిస్తున్నదాయి.

చైనాలో నేడు అమలులో ఉన్నయన్న జాతీయస్వయం నిర్ణయాధికారాలు, హక్కులు కూడా యిస్తుంది మైనారిటీలను ఆకర్షణపట్ట, రైతీయులు వారాసి తీర్పం చేసుకునేందుకు మనుగడ కూడ్రమేనని. వారిని సమైక్యం చెయ్యడానికి వింతదూరం కాదు.

సోవియట్ సరిహద్దులోని మైనారిటీ ప్రజలను 1969 నాటికంతా సోవియట్ యూనియన్‌కి తరిమివేస్తున్నట్లుగానే చైనీయులు ప్రకటిస్తూ వస్తున్నారనీ, అనేక సందర్భాల్లో గత్యంతరంలేక అలా తరలి వెళ్ళిపోతున్నవారిపై చైనీయులు వెనుకనుండి కాల్పులు జరిపారనీ ఇంతమందిని వెట్టి పడిన విదేశీయులు పేర్కొన్నాయి.

విముక్తి సంఘటనను కేంద్రప్రభుత్వం గుర్తించాలి

పారిస్‌లో జరుగుతున్న వియత్నాం శాంతి సంభాషణల్లో వారిచు విముక్తి సంఘటన ప్రతిపాదించిన న

విశాలాంధ్ర

1969 మే 29 గురువారం

సంయుక్త ప్రకటన

కమ్యూనిస్టు – మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శులు సుదీర్ఘ చర్చల అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటన, ఉభయ పార్టీల ఐక్య కార్యాచరణకు ఒక ప్రారంభం అని చెప్పవచ్చు.

కేరళ, పశ్చిమబెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వాలపై యావద్భారతంలోని ప్రజాతంత్ర శక్తులు ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. ఉన్న పరిమితులలో ప్రజలకుపీలైనన్ని సౌకర్యాలుకలిగించటంతోపాటు, కాంగ్రెసుకు నిజమైన అభ్యుదయకరమైనప్రత్యామ్నాయం, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన మాత్రమేనని ఈ ప్రభుత్వాలు నిరూపిస్తాయనే ఆశాభావంతో ఉన్నారు

ప్రజలు పెట్టుకున్న ఈ ఆశలకు అనుగుణంగా వ్యవహరించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వాలపైన, ముఖ్యంగా వానిలో ప్రధాన భాగస్వామి ఐన మార్క్సిస్టుపార్టీపైన ఉన్నది.

దురదృష్టవశాత్తు, మార్క్సిస్టుపార్టీ అందుకనుగుణంగా ప్రవర్తించటంలేదు.

ముఖ్యంగా కేరళలో, అవినీతి ఆరోపణలున్న మార్క్సిస్టు మంత్రులను వదిలివేసి, ఇండియన్ సోషలిస్టుపార్టీకి చెందిన కుంజూపై మాత్రమే ముఖ్యమంత్రి చర్య తీసుకోవటం, కేరళ ఐక్యసంఘటనలోని కలతలన్నింటికీ కారణం.

ఈ విషయంలో కమ్యూనిస్టుపార్టీ ఎంతో ఒపికతో, నచ్చచెప్పే ధోరణి ప్రదర్శిస్తూ వచ్చింది. ఐనా అందుకు లభిస్తున్న ప్రతిఫలం, ముఖ్యమంత్రి నంబూద్రిపాద్‌నుండి, నిరాధారమైన ఆరోపణలు దూషణలు మాత్రమే.

ఉభయ కమ్యూనిస్టుపార్టీల ఐక్యకార్యాచరణకు నేటి రాజకీయ పరిస్థితిలో ప్రత్యేక ప్రాధాన్య మున్నది

మితవాద పార్టీలు తమ విభేదాలను పరిష్కరించుకుని ఒక పార్టీగా రూపొందాలని యత్నిస్తున్నాయి. స్వతంత్ర, జన సంఘం, బి. కె డి పార్టీల చర్చలు ప్రస్తుతానికి వాయిదా పడినా, ఏకీకరణకై మితవాదశక్తుల ప్రయత్నం మాత్రం కొనసాగుతూనే ఉంది.

పాలకపార్టీయైన కాంగ్రెసులోనూ త్వరిత గతిని రాజకీయ విభజన ఏర్పడుతున్నది

మరొక వైపున, శివసేన, ఆర్. యస్ యస్ వంటి ప్రాంతీయ, మత సంస్థలు, ప్రత్యేక తెలంగాణా ఉద్యమంవంటి వేర్పాటు ఉద్యమాలు, పెద్దఎత్తున తలఎత్తుతున్నాయి.

క్షీణిస్తున్న దేశ ఆర్థికస్థితి, పెరుగుతున్న నిరుద్యోగం, పాత సామాజిక వ్యవస్థ పునాదులనే కలచివేస్తున్నది. ఈ అసంతృప్తిని, మితవాద, మతవాద, వేర్పాటు ఉద్యమాలు, దుర్వినియోగపరచుకోకుండా, జాగ్రత్తపడటంపైననే, ప్రజాతంత్ర ఉద్యమ భవిష్యత్తు ఆధారపడింది.

వామపక్ష ప్రజాతంత్ర సంఘటనకు, ఉభయ కమ్యూనిస్టుపార్టీల ఐక్య కార్యాచరణకు – ఈ దృష్ట్యా విశేష ప్రాధాన్యమున్నది.

ఉభయ కమ్యూనిస్టుపార్టీలమధ్య, సిద్ధాంత, రాజకీయ విభేదాలున్నమాట నిజం ఐక్యసంఘటన ప్రభుత్వాల నిర్వహణలోనూ భేదాభిప్రాయాలున్న విషయం విదితమే కాని ఇవేవీకూడా, ఉమ్మడి లక్ష్యాన్ని విస్మరింప చేసేంత తీవ్రమైనవి కావు, కారాదు.

నిరాధారమైన ఆరోపణలు,బహిరంగదూషణలు చేయడాన్ని, తమ పార్టీ ప్రాబల్యాన్ని ఏదో విధంగా పెంచుకోవాలనే సంకుచిత తత్వాన్ని, మార్క్సిస్టుపార్టీ విడనాడి నట్లయితే, పై విభేదాల నన్నిటినీ సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవటం అసాధ్యం కాదు. పూర్తిగా సాధ్యమే కూడా.

కలకత్తా సంయుక్త ప్రకటన అట్టి వాంఛనీయ పరిణామానికి త్రోవ తీయగలదనే ఆశించుదాము.

కేరళలో మంత్రులపై ఆరోపణలు

న్యాయస్వభావంగలసంఘంచేప్రాథమిక దర్యాప్తుకుమార్క్సిస్టులెందుకుసిద్ధపడరు?

ఏ సమస్య మీదనైనా ఒక చోట భారతం వ్రాసి అసలు విషయాన్ని దాటవేసి - సంబంధం ఘన్నవీ లేదనీకలా పులుముచేసి దవిపేవాటికి వినేవాటికి గందరగోళం కలిగించటం 'ప్రజాశక్తి' వత్తిడా. దాని సంపాదకులూ ఈ మధ్య అలవాటుపడిన అరిగిపోయిన పనిగా కనిపిస్తోంది

"మితవాద కమ్యూనిస్టులు బలపరిచేది ఐక్య సంఘటనా? లేక అవినీతినా?" అనే ప్రశ్నార్థకమైన శీర్షికతో సుదీర్ఘ వ్యాసాన్ని ప్రచురించారు 17 వ తేదీ సంచికలో.

విషయం మీద తేల్చుకోవలసున్న సమస్య ఇదే అయితే దీనికి ఇన్ని పేజీలు దండగపెట్టి ఇదమిదమని తేల్చవలసిన ఎనిలేటు వ్యాసంలో అసందర్భ విషయాలను వదలి ఈ ఒక్క ముఖ్య విషయానికే పరిమితమవుదాం.

వ్యాసమంతా వంకర టింకర వ్యవహారాల్తోనింపి చివరికి అసలు సమస్యకు వచ్చారు "మంత్రులపై వచ్చిన ఆరోపణలలో ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయో లేదో తేల్చేందుకుగాను ముఖ్యమంత్రి ప్రాథమిక విచారణ జరపబూనుకోవాలనీ మొత్తం విచారణ అంతా - ప్రాథమిక విచారణతోనూ - ప్రస్తుతం ఉద్యోగంలోనున్న, లేదా ఉద్యోగ విరమణ చేసిన హైకోర్టు జడ్జీకి వదలివేయాలని మితవాద కమ్యూనిస్టులు చేస్తున్న డిమాండును ఆయన (శ్రీ నంబూద్రిపాద్) త్రోసిపుచ్చారు." ఇది ప్రజాశక్తివ్యాసంలోని వాక్యాలు

అసలు వివాదంలోని ముఖ్యాంశం ఇదే ఏమంత్రి మీద ఆ నీతి ఆరోపణలు వచ్చినా దాని విచారణ ఒక నిష్పాక్షిక వ్యక్తికి వదలాలా? లేక మార్క్సిస్టు వారికి చెందిన ముఖ్యమంత్రికి వదలాలా? అనేదే సమస్య. న్యాయ విచారణకు సంబంధించిన ప్రాథమిక సాక్ష్యాధారమున్నదీ లేనిదీ తేల్చవలసింది ముఖ్యమంత్రి అనేది మార్క్సిస్టు పార్టీ వాదన.

పైగా శాసనసభ్య అవినీతి నేరారోపణలకు గురైనా కొన్ని మంత్రుల్లో ముగ్గురు మార్క్సిస్టుపార్టీకి చెందినవారు అనన్నప్పుడు దాని న్యాయ న్యాయాలను తేల్చే దార్యత మార్క్సిస్టు పార్టీ ముఖ్యమంత్రికే ఇవ్వాలని పట్టుబట్టటం పిల్లి వారి పేడు ప్రతిష్టను ఇనుమడింపచేసే విషయం మార్క్సిస్టుపార్టీ గుర్తించి వుండవలసింది.

ఇతరులకు చెప్పే నీతులు తమకు వర్తించవా?

ఈ విషయంలో ఇతరులకు నీతులు చెప్పే మార్క్సిస్టు పార్టీ ఈ సమస్యపై కనీస నీతినిపాటించి వుండవలసింది.

నిష్పాక్షిక విచారణకు నిలబడి తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకునే సాహసాన్ని ప్రదర్శించి వుండవలసింది ప్రస్తుత సంక్షుభితలో ప్రధాన భాగస్వామిగా ఈ సుప్రసిద్ధ సంప్రదాయాన్ని ప్రవేశపెట్టి వుండవలసింది దీనికి సిద్ధం కాకపోవటంలో మార్క్సిస్టు పార్టీ మంత్రులకున్న ఐచిత్యత ఏమిటో!?

ఐ. యస్. పి మంత్రి శ్రీ కుంజూపై వచ్చిన నేరారోపణలకు ముఖ్యమంత్రి ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయని భావించి పూర్తి దర్యాప్తుకు ఎంపటానికి సిద్ధమైతే అవినీతిని సహిస్తున్నారా శ్రీ కుంజూను కమ్యూనిస్టుపార్టీ వెనకవేసుకు వచ్చిందని ప్రజాశక్తి వ్రాయటంలో ఒక వీరమెత్తు సత్యం లేదు

శ్రీ కుంజూ విషయం న్యాయ విచారణకు సంపటంలో తమ కేమాత్రం భిన్నాభిప్రాయంలేదని కమ్యూనిస్టుపార్టీ కేరళ రాష్ట్ర కార్యదర్శి బహిరంగంగా ప్రకటించింది. అదే సమయంలో ఆరోపణలలో అవినీతి ఆరోపణలకు గురికాని మిగతా మంత్రుల విషయంగూడా విచారణ చేయాలనేది కమ్యూనిస్టుపార్టీ వారిస్తూ వచ్చింది. తమ పార్టీకి చెందిన ముగ్గురు మంత్రులు మీద ప్రాథమిక సాక్ష్యాధారంలేదని తమ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి చెబుతున్నారుగాబట్టి విచారణకు అంగీకరించమనేది మార్క్సిస్టుపార్టీ వాదన.

"కేరళ ఆర్థికమంత్రి ఎంకికి రాజీనామాయిచ్చి. న్యాయవిచారణకు సంసిద్ధత తెలియజెయ్యటం మంచి సాంప్రదాయం" అని కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ యస్ కుమారన్ మే 13 వ తేదీన ప్రకటన చేశారు. అవినీతి నేరారోపణలు గల యితర

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ

మంత్రులపై గూడా యిదే విధంగా విచారణ జరపాలని శ్రీ కుమారన్ డిమాండు చేశారు.

కమ్యూనిస్టుపార్టీ వైఖరి ఎప్పుడూ స్పష్టమే

ఇండియన్ సోషలిస్టు పార్టీ మంత్రి శ్రీ కుంజూ రాజీనామాను తమ పార్టీ హర్షిస్తోందని కేరళ వ్యవసాయ మంత్రి. కమ్యూనిస్టు పార్టీ నాయకులూ శ్రీ గోవిందన్ నాయర్ మే 15వ తేదీన చెప్పారు. అయితే గత శాసనసభ సమావేశంలో అవినీతి ఆరోపణలకు గురైన రెవెన్యూ, అటవీ, రవాణాశాఖ మంత్రులు (ముగ్గురూ మార్క్సిస్టు పార్టీవారే) విషయంలో గూడా అదే దర్యాప్తునుకుని న్యాయవిచారణ జరపమని మంత్రి శ్రీ గోవిందన్ నాయర్ డిమాండ్ చేశారు.

రాష్ట్ర కమ్యూనిస్టుసమితి అందజేసిన 13 అంశాల విషయంలో 12 విషయాలకు గురించి దర్యాప్తుకు తమ పార్టీ సిద్ధంగా వుందని. కాని మంత్రులపై వచ్చే అవినీతి ఆరోపణలకు ప్రాథమిక సాక్ష్యాధారాలున్నదీ లేనిదీ న్యాయ విచారణద్వారా నిర్ణయించాలని డిమాండు విషయంలో రాజీలేదని శ్రీ నంబూద్రిపాద్ అదేరోజున చెప్పారు. ఈ విషయంలో నిష్పాక్షిక న్యాయ విచారణ అంటేనే ఇంత బెదిరిపోవలసిన లోగుట్టువారికే తెలుసు! కేరళ ప్రజలకే తెలుసు!!

కాంగ్రెసు ప్రతిపక్షాలు పనిచేస్తున్న రాష్ట్రాల్లో గాని, కేంద్రంలోగాని మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను కాంగ్రెసుకు చెందిన ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి విచారించి ప్రాథమిక సాక్ష్యాధారాలున్నవని తెలిసేసరికి న్యాయవిచారణకు సంపాలనే సూత్రాన్ని మార్క్సిస్టుపార్టీ అమలిస్తోందా? లేదా కాంగ్రెసు రాష్ట్రాల్లో ఒకతరహా నియమం నిందనటం ఐక్య సంపటన ప్రయత్నాలకు వేడు నియమం నిబంధనలు వుండాలంటుందా?

కమ్యూనిస్టుపార్టీ మాత్రం కాంగ్రెసు ఎరిపారించే అ అవ్యాప్తిల్లో అవినీతికి నెనవాసు ఈమాత్రంగానైనా తప్పించుకోలేదు అవకాశం యివ్వటాన్ని అంగీకరించదు అదేవిధంగా కేరళలోనూ అవకాశంఇవ్వదు

కమ్యూనిస్టు పార్టీ కేరళ రాష్ట్ర సమితి ఈ విషయంలో స్పష్టమైన ప్రకటన చేసింది

"కేరళలో ఐక్య సంపటన ప్రధాన్యత ఏర్పడి నప్పుడు అవినీతి రహితమైన సక్రమ పరిపాలన అత్యావశ్యకతుందని ప్రజలు ఆశించారు. కాని నిగ్గు చేసైన విధంగా మార్క్సిస్టుపార్టీ వ్యవహరించి ప్రజల ఆశలను ఆడియాసలు చేసింది

ప్రజల్లో ఏర్పడిన అనుమానాలు

"కేరళ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యాన వున్న రవాణా సంస్థలో అనేక రకాల అవినీతికర దర్యాప్తు జరుగుతున్నాయి. ధామి ఎంపికాటికి సంబంధించిన వ్యవహారంలో రెవెన్యూ మంత్రి చూపిన ఎడతనం. బహు పీతి నగ్నంగా బయట బడి ది. అంతేగాక ఆర్థిక ఆరోగ్య శాఖలు నిర్వహిస్తున్న మంత్రిపై తీవ్రమైన ఆరోపణలు జరుపబడ్డాయి

"పై తెలిపిన అవినీతికర దర్యాప్తులనుచూచి కేరళలోని సామాన్య ప్రజలు విస్తుపోతున్నారు.

"ఐక్యసంపటన మంత్రివర్గంలో మార్క్సిస్టుపార్టీ ప్రధాన రాజకీయపార్టీగా వుండికూడా తన పార్టీకి చెందిన మంత్రులు జరిపిన అవినీతి దర్యాప్తులపట్ల ఉదాసీనంగావుండిపోయింది. కాని ఎప్పుడైతే ప్రజల్లో వీరిపట్ల అనుమానం, ఆందోళన బయలుదేరిందో అప్పుడు తమ తప్పులను సవరిస్తే చూసేందుకు సోపు మెదలవలసివచ్చింది

"ఇటీవలనే మార్క్సిస్టుపార్టీ నాయకులు ఆర్థిక శాఖా మంత్రిపై వచ్చిన అవినీతికర ఆరోపణలను గూర్చి దర్యాప్తు జరపవలసుతుందని ఒక ప్రకటన చేశారు కాని తమపార్టికి చెందిన మంత్రులపై వచ్చిన ఆరోపణలను గూర్చికూడా దర్యాప్తు జరుపుతామని మాత్రం ప్రకటించలేదు.

దీనిని దృష్టిలో పెట్టుకుని అవినీతి నిర్మూలనను మార్క్సిస్టు పార్టికి గల చిత్తశుద్ధిని మేము తీవ్రంగా శంకించవలసి వచ్చింది "

ఇంతకాలకేరళకమ్యూనిస్టుసమితికీమ్మానంలోవిధానాలు ఇంత విస్పష్టమైన తీర్మానాన్ని ఏప్రిల్ 27, 28 తేదీలలో చేసిన తర్వాత మే 17 వ తేదీన ప్రజాశక్తి వ్యాసకర్త "అవినీతికి వ్యతిరేకంగా దృఢమైన పోరాటం సాగించటానికి ఐక్యసంఘటన పూనుకోవటంతోనే" కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థిత సంఘంమీద

(మిగతా 3 వ పేజీలో)

శ్రీకాకుళం గిరిజనోద్యమం, ప్రత్యేక తెలంగాణా ఆందోళన రెండూ ఒక్కటేనని నక్సలైట్లు

విశాఖ. మే 28

నక్సలిబరీ వాదులచే ప్రచురించబడి ఇచ్చట పంచిపెట్టబడుతున్న కరపత్రాలలో శ్రీకాకుళం గిరిజనోద్యమాన్ని, ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని, రాయలసీమ వెనుకబాటుతనం రూపుమాపేందుకు కొనసాగించబడుతున్న ఉద్యమాన్ని, అన్నీ ఒక గాటనగట్టి ఇవన్నీ సాయుధ విప్లవోద్యమానికి ప్రతిబింబాలుగా చిత్రించడం జరిగింది.

నక్సలిబరీవాదులు ప్రచురిస్తున్న కరపత్రాలు కొన్ని ఇటీవల ఇక్కడ కన్పడుతున్నాయి.

ఏప్రిల్ నెల 10 వ తేదీతో శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు కమిటీ, జిల్లా రైతాంగ సంఘాల సమితి పేరిట విడుదల చేయబడిన కరపత్రంలో "ఎక్కడికక్కడ ప్రజలుతిరుగుబాటుతండాలుగా కదిలి సాయుధులై సాగిస్తున్న విప్లవ కార్యక్రమంలో ఇప్పటికి సుమారు 5 లక్షల రూపాయలు విలువచేసే భూస్వాముల వద్దనున్న ప్రాంతరోజులను రద్దు చేయటం జరిగింది సుమారు 200 తులాల వద్దుల బంగారం రైతాంగానికి భూస్వాముల వద్ద నుండి స్వాధీనం చేసుకొని వస్త్రు ఇవ్వటం జరిగింది. 8 మంది భూస్వామ్య దుర్మార్గులను అంతం చేయటం జరిగింది. 23 మంది సాయుధ పోలీసులు హతం చేయబడినారు" అని పేర్కొన్నారు.

ఇదే కరపత్రంలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని, ఏప్రిల్‌వోద్యమంగా చిత్రించటంతో పాటు "మరి వెనుకబడిన రాయలసీమ ఈ మధ్యనే ప్రత్యేక సమావేశం జరిపింది కడపజిల్లాగానికి రాజకుమారి" అని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ కమిటీ పేరున విడుదల చేయబడిన మరో కరపత్రంలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని విప్లవోద్యమంగా చిత్రించటంతోపాటు, సమైక్య విశాలాంధ్ర పరిరక్షణ అవసరాలను నొక్కి వక్కాణించిన కమ్యూనిస్టుపార్టీ. మార్క్సిస్టుపార్టీలను ఇదే సందర్భంగా శ్రీ తరిమెల నాగిరెడ్డిని తిట్టిపోశారు. "ప్రత్యేక తెలంగాణా స్థానంతో పాటు భూస్వామ్య విధానాన్ని నిర్మూలించగల ప్రజారాజ్యం స్థాపించుకునేవరకు విరామం లేని పోరాటం కొనసాగిద్దాం" అని అన్నారు.

'రేపల్లె తాలూకా విప్లవ రైతాంగం కదిలింది' అనే కరపత్రంలో "రాజోలు గ్రామ వ్యాపారి శ్రీ కొమ్మూరి సుబ్బారావుకు తగిన శిక్ష విధించారు. ఏప్రిల్ 10 వ తేదీన విప్లవ రైతాంగం ఆ ప్రజాపీడకుని యింటిలో ప్రవేశించి, డబ్బు బంగారం, ఇతర వస్తువులను కాకట్టు దస్తావేజులు, ప్రాంతరోజుల్ స్వాధీనంచేసుకున్నారు" అని పేర్కొన్నారు.

మరో కరపత్రం శ్రీ కొల్లా. వెంకయ్య పేర ప్రకటించబడింది ఈ కరపత్రంలో శ్రీ తరిమెల నాగిరెడ్డి శ్రీకాకుళం విప్లవకారులఅనుభవాలను అంగీకరించవిధానరించటం ద్వారా, విప్లవానికి ద్రోహం చేశారని, విప్లవత్వాన్ని విడనాడి వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.

అక్రమాస్యులైన వారి సంఖ్య 6 820 ప్రాంతాలు కొన్ని ఇటీవల ఇక్కడ కన్పడుతున్నాయి. ఈ ద్యాలాయు కలవాడు 1872 హైయ్యర్ సెకండరీ లేక పైటిస్యులేట్సు 37 మంది జిల్లా మొత్తంలో ఒక్క గ్రాడ్యుయేట్ కూడా లేడు

జిల్లాలోని మొత్తం ఎనిమిది గిరిజన బ్లాక్‌లలో 277 ఎలిమెంటరీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 221 పాఠశాలలకు భవనాలులేవు.

రోడ్ల పరిస్థితి

జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో అయా రోడ్ల నిర్మాణానికిగాను. తృతీయ ప్రణాళికాంతానికి రు 88 12 లక్షలు ఖర్చుచేయబడినాయి వీటి నిర్మాణానికి రు 183 54 లక్షలు ఖర్చుకాగలదని అంచనా వేయబడింది దీనిని బట్టి రోడ్ల నిర్మాణం పూర్తి కాలేదని. కాలం గడిచినకొద్దీ పూర్తి చేయుటకని రోడ్లు తుడిచి పెట్టుకుపోయి నామమాత్రం లేకుండాపోయాయని అర్థం చేసుకోవటం కష్టంకాదు

రాయలసీమ జిల్లాల రైతుసంఘ కార్యకర్తల సమావేశం

ప్రొద్దుటూరులో జూన్ 9 న

హైదరాబాద్, మే 28

రాయలసీమ జిల్లాకు చెందిన రైతు సంఘ కార్యకర్తల సమావేశం జూన్ 9 వ తేదీన కడపజిల్లా ప్రొద్దుటూరులో జరుగుతుంది.

సమావేశానికి తాలూకా రైతుసంఘ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రదేశ్ సంఘ కార్యవర్గసభ్యులు, ప్రదేశ్ సంఘ సాధారణ సంఘ సభ్యులు ఆహ్వానింపబడ్డారు. రాష్ట్ర సంఘ అధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావు హాజరవుతారు.

తెలంగాణా ప్రాంత రైతు సంఘ కార్యకర్తల సమావేశం

జూన్ 7 వ తేదీన

హైదరాబాద్ మే 28

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ తెలంగాణా ప్రాంత కార్యకర్తల సమావేశం జూన్ 7వ తేదీన హైదరాబాద్‌లోని ప్రదేశ్ సంఘ కార్యాలయంలో జరుగును.

సమావేశం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది.

తెలంగాణా ప్రాంత వ్యవసాయ కార్మిక సమావేశం

జూన్ 5 న కరీంనగర్‌లో;

హైదరాబాద్, మే 28

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జల యెల్లమందారెడ్డి ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు.

మే 27, 28 తేదీలలో జరుగనున్న ప్రదేశ్ వ్యవసాయకార్మిక మహాసభ కృష్ణా జిల్లాలో నిలిపివేసిన తుపానువల్ల వాయిదా పడింది. తిరిగి వెంటనే మహాసభ జరపటకు సాధ్యం కాదు.

అందువలన ప్రాంతాల వారీగా ముఖ్య కార్యకర్తల సమావేశాలు జరపాలని నిశ్చయించాము నల్లగొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల కార్యకర్తల సమావేశం కరీంనగర్ నగర్‌లో జరుగును - సమావేశం జూన్ 5 వ తేదీ పునరయం ప్రారంభమగును. ఈ సమావేశానికి జిల్లా సంఘాల కార్యవర్గ సభ్యులు యితర ముఖ్యులు హాజరు కావలెను.

బంజు పోరాటం, జీతాలు, కూలీరేట్లు, కూలిరుణాలు,తక్కువసంఘనిర్మాణం మొదలగు విషయాలను సమావేశంలో చర్చిస్తారు. సమావేశం ప్రాముఖ్యతను గురించి తగిన సంఖ్యలో హాజరు కావిలసిందిగా కోరుచున్నాను.

ఈ సమావేశానికి ప్రదేశ్ కార్మిక వ్యవసాయ సంఘం నాయకులు శ్రీ బి. దర్మారికం శ్రీ కె. గోపాలరావు డాక్టర్ వెంకటరామారావు, శ్రీ గజ్జల యెల్లమందారెడ్డి మొదలగు నాయకులు హాజరౌతున్నారు.

అత్యంతముఖ్యులు తెలిసిన వివరము రైతుల వద్దనున్న పొగాకు మొత్తం కొనుగోలు చేయుస్తానని చెప్పారు. వెంటనే యీ సంగతిని తిరిగి తీసుకుపోవుచున్న రైతాంగానికి శ్రీ వూరా సుబ్బయ్య తెలియ జేశారు.

ఒకవేళ ఐ యల్. టి. డి. కంపెనీ రైతులవద్ద యున్న పొగాకు కొనుగోలు చేయుట కంటే ప్రభుత్వమే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా రైతుల వద్ద యున్న మొత్తం పొగాకును కొనుగోలు చేయవలసిందిగా రాష్ట్ర సంఘం డిమాండ్ చేస్తూ వున్నది.

కాశ్మీర్‌ను వదిలే సమస్య లేదు

శ్రీ దినేష్‌సింగ్ ప్రసంగం

న్యూఢిల్లీ, మే 27

కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు వదిలి భారత్ ఎక్కడికో పారిపోవాలని నేను అడ్డుకుడ ఎక్కిమనియా ఉత్తర ఆఫ్రికా దేశాలలోని భారత రాయబారుల సమావేశంలో విదేశాంగ శాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ తెలిపారు.

ఈ సభ అయిదు రోజులపాటు జరుగుతున్నది

మతపరమైన దేశంగా వుండాలని కాలం చెల్లిన భావాలను అంటిపెట్టుకున్న పాకిస్తాన్ అయిన విమర్శించారు

భారత్ బహుళ జాతీయ దేశంగా వర్ధిల్లుతోంది. ఇందులో ముస్లింలు సంతోషంగా జీవిస్తున్నారు. ఇదే పాకిస్తాన్ దుష్ప్రచారం చేసిన ప్రాంతాలని ఆయన అన్నారు.

ప్రజల ఆకాంక్షలతో సారూప్యంగల పోరాట పద్ధతి

విప్లవానికి మార్గమని శ్రీ మొహిత్‌సేన్ స్పష్టీకరణ

హైదరాబాద్, మే 27

"కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించిన విప్లవ విధానం, లేక పోరాట పద్ధతి ప్రజల ఆశలతో ఆకాంక్షలతో సారూప్యత కలిగి ఉన్నదనుమాత్రమే ఆ విప్లవం. లేక, ఆ పోరాటం జయప్రదమవుతుంది' అని ప్రముఖ మార్క్సిస్టు సిద్ధాంతవేత్త శ్రీ మొహిత్‌సేన్ మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీవారు యీనెల 22 వ తేదీన పై. యం. సి. ఎ. లో తెలిపిన శతజయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ చెప్పారు. "అధునిక కాలానికి తెలివిగల అనుగుణ్యత" అన్న అంశంపై యీగోష్ఠి జరిగింది.

ప్రముఖ విప్లవవాది, అమరవీరుడు భగత్‌సింగ్ సహచరుడు అయిన శ్రీ విజయ కుమార్‌సిన్హా సమావేశానికి అధ్యక్షత వహించారు.

కార్మిక వర్గోద్యమానికి అంకితమైన కమ్యూనిస్టు పార్టీ ఒక్కటి మాత్రమే కార్మికులను సమైక్యం మొనర్చి, సంఘటితులనొనర్చగలదు. పెట్టి బూర్జువా దళారులను, సంకుచిత ఆర్థిక స్వార్థాలు కలిగిన కార్మిక సంఘ కార్యకలాపాలను ప్రతిఘటింపగలదు. దేశ కాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కమ్యూనిస్టు ఉద్యమం తన వ్యూహాన్ని, ఎత్తుగడలనూ రూపొందించుకోవాలని లెనిన్ బోధించారని శ్రీ మొహిత్‌సేన్ చెప్పారు.

తన కాలంలోని కార్మికోద్యమానుభవాలను దృష్టిలో పెట్టుకొని. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ప్రస్తుత పరిస్థితులలోని కొత్తదనము లెనిన్ అన్వయించారు. ఆ క్రమంలోనే, మార్క్సు ఊహించ నటువంటి. పెట్టుబడిదారి విధానానికి అత్యున్నత అంతిమ దశయైన సామ్రాజ్యవాదాన్ని గురించి నిర్వచించారని శ్రీ మొహిత్ అన్నారు.

సాయుధ విప్లవానికి తరుణం కాదు

శ్రోతలడిగిన పలు ప్రశ్నలకు జవాబులు చెప్తూ నేటి భారత దేశంలో సాయుధ విప్లవానికింకా తరుణం ఆసన్నం కాలేదని వార్షమెంటరీయేతర ప్రజా పోరాటాలద్వారా సోవియట్‌లకు శాంతి మార్గ పరివర్తనావకాశాలు లేకుండా లేవని నమ్మలేమని శ్రీ మొహిత్ చెప్పారు

సమ్మెలు - సరోద్నిక్కులు

రేపటి విప్లవకారులుండి పుట్టిన నక్సలైట్ల దుస్సాహసిక సమ్మెలు యువిరమ్యన్ విప్లవ క్రమంగా పనిని సరోద్నిక్ తరహా ఉద్యమం గమనమును కమ్మకుండా ప్రజలు తప్పుడు దిక్కుకు దారితీస్తాయని, ప్రజలో ప్రజల మధ్య జరిగే వ్యవహారాలు అని శ్రీ మొహిత్ వర్ణించారు

కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతావశ్యకత

కమ్యూనిస్టు ఉద్యమంలో ఐక్యతను సాధించటం ఒక్క కమ్యూనిస్టులకే కాకుండా యావత్భారత దేశానికి అత్యంత ఆవశ్యకమన్నారు.

విజయకుమార్ సిన్హా ఉద్బోధ

సమకాలీన యువతరానికి మార్గదర్శనం చేయవలసిన బాధ్యత కమ్యూనిస్టులదే అని విప్లవకారుడు శ్రీ విజయకుమార్‌సిన్హా సమావేశానికి అధ్యక్షత వహించారు.

కార్మిక వర్గోద్యమానికి అంకితమైన కమ్యూనిస్టు పార్టీ ఒక్కటి మాత్రమే కార్మికులను సమైక్యం మొనర్చి, సంఘటితులనొనర్చగలదు. పెట్టి బూర్జువా దళారులను, సంకుచిత ఆర్థిక స్వార్థాలు కలిగిన కార్మిక సంఘ కార్యకలాపాలను ప్రతిఘటింపగలదు. దేశ కాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కమ్యూనిస్టు ఉద్యమం తన వ్యూహాన్ని, ఎత్తుగడలనూ రూపొందించుకోవాలని లెనిన్ బోధించారని శ్రీ మొహిత్‌సేన్ చెప్పారు.

తన కాలంలోని కార్మికోద్యమానుభవాలను దృష్టిలో పెట్టుకొని. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ప్రస్తుత పరిస్థితులలోని కొత్తదనము లెనిన్ అన్వయించారు. ఆ క్రమంలోనే, మార్క్సు ఊహించ నటువంటి. పెట్టుబడిదారి విధానానికి అత్యున్నత అంతిమ దశయైన సామ్రాజ్యవాదాన్ని గురించి నిర్వచించారని శ్రీ మొహిత్ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీకి పెండ్లి కానుక

కొల్లూరు, మే 28

తెనాలి తాలూకా కొల్లూరు గ్రామ కమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ చొప్పర పీరయ్య తమ ప్రథమ పుత్రిక చి॥ కామాక్షికి ఈ నెల 6 వ తేదీన వివాహంజరిపిన సందర్భంగా కమ్యూనిస్టుపార్టీకి రు 55 రు విరాళం యిచ్చారు.

విద్యారంగంలో విశాఖజిల్లా గిరిజనుల వెనుకబాటుతనం

మొత్తం విశాఖజిల్లా గిరిజనుల సంఖ్య రెండులక్షల పదమూడువేల ఎనిమిదివందల ఇరవై కాగా, ఎటువంటి విద్యాప్రమాణంలేక

పగాకు పండించే రైతుల అవస్థలు

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కొనుగోలు చేయవలసిందిగా గిద్దలూరు తాలూకా రైతు సంఘం డిమాండ్

గిద్దలూరు, మే 28

గిద్దలూరుతాలూకాలో రైతులు పండించిన వర్జీనియా నాటుపొగాకు మొత్తంగా కొనుగోలు చేయవలసిందిగా శాసనసభ్యులు శ్రీ పూల సుబ్బయ్య నాయకత్వాన ప్రతినిధి వర్గం ఐ. యల్. టి. డి. కంపెనీ గిద్దలూరు బయ్యరును కోరింది. అందుకు బయ్యరు అంగీకరించారు.

ఒకవేళ వారు కొనుగోలు చేయకపోతే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఉపనికి తలపడవలసిందిగా తాలూకా రైతుసంఘం కోరుతూవుంది

గత 10 12 సంవత్సరముల నుండి గిద్దలూరు తాలూకా రైతులు పండించిన నాటుపొగాకును ఐ. యల్. టి. డి కంపెనీ వారు మాత్రమే కొనుచున్నారు. ఇతర కంపనీలు ఏవి కూడా లేకపోవటం విన్నవి చెప్పినదే పేమన్నట్లు వున్నది.

ప్రస్తుతం ఐ. యల్. టి. డి కంపెనీ వారు రైతులు పండించిన నాటుపొగాకును కొంటూవున్నారు వీరు రైతులతో అగ్రిమెంటు చేసుకొన్నమేరకు పొగాకు కొనుగోలుచేసి రైతులవద్ద రిజర్వుపొగాకు ఎరిస్తేనే తీరుతుంది

ఈ విషయమై ఈ నెల 21 వ తేదీన ఐ. యల్. టి. డి బయ్యరితో రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శి శ్రీ వూరా సుబ్

ఆకివీడు ప్రాంతంలో రు. 1 కోటి, పిరంగిపురం సమితి ఏరియాలో రు. 50 లక్షలు నష్టం

జలప్రళయంలో నిర్వాసితులైనవారి గోడు

ఏలూరు, మే 28

ఆంధ్ర కోస్తా జిల్లాలో సంభవించిన తుఫాను వీభత్సం ద్వారా కలిగిన అపార నష్టాల గురించి మారు మూలప్రాంతాల వార్తలు ఇప్పుడిప్పుడేవస్తున్నాయి. గుంటూరుజిల్లా పిరంగిపురం ప్రాంతంలో రు. 50 లక్షల ఆస్తి నష్టమైంది. పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు ప్రాంతంలో ఒక కోటి రూపాయిల వరకు ధ్వంసం జరిగింది. నిరాశ్రయుల గోడు వర్ణనాతీతంగా వుంది. బాపట్ల తాలూకాలో జలప్రళయం జరిగిన మూడు రోజుల క్కూడా అది కారులు సహాయ చర్యలు ప్రారంభించలేదు.

ఈ నెల 17వ తేదీ రాత్రి తుఫాను దాటి వర్షాలకు. బావలు పూర్తి ఇండ్లు ఆ రాత్రికే పడిపోయినవి. 18 వ తేదీ రాత్రి వచ్చిన వరదతో మొత్తం అలముమై పోయింది. గత 50 సంవత్సరాలలో యిలాంటి వరద వచ్చినట్లు లేదని వృద్ధులు చెబుతున్నారు.

తండ్రికొరకు వుంచుకొన్న దాన్యం పూర్తిగా నీట మునిగిపోయింది. గ్రామాలను, ప్రభుత్వ భవనాలలోనూ స్కూళ్ళలోనూ చేర్చడం జరిగింది

జిల్లా మార్కెటింగ్ సొసైటీ వారి తాలూకా వెయ్యిబస్తాల వరుసు వరద నీటిలో మునిగివున్నవి.

కాజమంచి సుబ్బారావు ఫ్యాక్టరీ గోనె కూలి 2 వేల బస్తాల దాన్యం. 800 బస్తాల బియ్యం. నీటిపాలైనవి.

చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన వ్యవసాయ పనిముట్లు బండ్లు వరుసు పెద్ద సంఖ్యలో కొట్టుకొనిపోయినవి.

పి. అమ్ముబసాలెంలో పాలంలో మట్టి వని చేయుచున్న గురవయ్య కుటుంబం మొత్తం 7 గురు వర్షానికి ఇండ్రికింద కూర్చొనివుండగా, ఇండ్లతోసహా అందరూ గంగపాలైనారు.

ముదుకొండపాడు, కంకటపాలెం, నర్సాయపాలెం, చేతపూడి, కొత్తపాలెం గ్రామాలలో పూరి ఇండ్లు పూర్తిగా పడిపోయినవి.

ఈ విధంగా బావట్ల తాలూకా వరద బాధ వందల వందల సంఖ్యలో మనుష్యులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది.

కంకటపాలెం, నర్సాయపాలెం, ముదుకొండంతపాడు గ్రామాలలో మొత్తం పశువులు కొట్టుకొని పోయినవి. కొట్టుకుపోయిన గడ్డి వాములు మినహా మిగతావి నీళ్ళలో మునిగి వున్నవి.

ఇంత వీభత్సం జరిగిన మూడు రోజుల వరకు ప్రభుత్వాధికారులు ఏ సహాయకార్యములు ప్రారంభించలేదు.

స్థానిక ప్రజలే నిర్వాసితులైనవారిని ఆదుకొంటూ వున్నారు.

గ్రామాలలో బచ్చిపోయిన పశువులద్వారా వస్తున్న దుర్వాసన-నివారించేందుకు అంటువ్యాధులు వ్యాపించకుండా అరికట్టేందుకు - కళేబరాలను తొలగిస్తూ వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాల్సినదిగా తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి తాలూకా రైతునంతు కార్యదర్శి శ్రీయుతులు సయ్యద్ ఫరీద్, చెన్నేశ్వరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరినారు.

ఇళ్ళు కూలిపోయిన వ్యవసాయ కార్మికులను ఆదుకోవాల్సినదిగా. వ్యవసాయం కొనసాగించేందుకు రైతాంగానికి అప్పులు విరివిగా యివ్వాల్సినదిగా ఆ ప్రకటనలో వారు కోరారు.

పిరంగిపురం సమితిలో 30 లక్షలు నష్టం

పిరంగిపురం సమితిలో అన్ని గ్రామాలలో తుఫానువల్ల దెబ్బతిన్నాయి. 3 వేల యిండ్లు కూలిపోయాయి. 5 వేల గృహాలు దెబ్బతిన్నాయి. వేలాది పశువులు పాకలు కూలిపోయాయి. నూరు పూరాను ధ్వారసులు కూలిపోయాయి. 2 వేలమందిగా గొర్రెలు. నూరు పశువులుమరణించాయి. ధాన్యపుపాకలలో నీరు చొచ్చుటవలన 2000 బస్తాలు తొక్కుడు. 1000 బస్తాల వడ్లు. వేల కిస్తీంటాలు మిర్చి. పొగాకు పాడైపోయాయి. బాబు వట్టాయి. పత్తెనవల్లి, గన్నెవాడి వందిగం చినమక్కెనల కోర్రంపాలు పాలయినవి. కంచెపూడి తాడేపల్లి, రేపూడి చెరువులకు గండ్లుపడ్డాయి. 200 ఎకరాలలో దాన్యపంట చేతికి రాకుండా పోయింది. విమ్మతోటలు, మామిడి తోటలు రాలిపోయాయి. వ్రత్తిచేలు పాడైపోయాయి. యిండ్లలోకి నీరుపోయి ధాన్యం, బియ్యం తడిశాయి. మొత్తం 30 లక్షల నష్టం వాటిల్లినట్లు అంచనాలు వేశారు. అమరావతి-పిరంగిపురం రోడ్డు పూర్తిగా పాడైపోయి రెండవరకు ప్రయాణానికి లేనట్లు కన్పిస్తుంది. పిరంగిపురం, కొండపేట రోడ్డు నామరూపాలు లేకుండా పోయింది.

పెదుగురాళ్ళలో భారీనష్టం

గుంటూరుజిల్లా, నర్సారావుపేట తాలూకాలో అకిపట్లాలపల్లి పంచాయితీలో ఇటీవలనే ఏకకీలపాటు జరిగినది. పెదుగురాళ్ళ గ్రామంలో 61 ఇళ్లు పడిపోయినవి. ముఖ్యంగా యాదవులకు చాలా నష్టం జరిగినది. పెదుగురాళ్ళలోనే సుమారు 500 దాకా గొర్రెలు. మేకలు చనిపోయినవి. దాన్యాలకు పూర్తిగా పోయింది. తుమ్మలచెర్వు గ్రామంలో సుమారు 150 వరకు ఆవులు చనిపోయినవి. గొర్రెలు 200 వరకు చనిపోయినవి.

గొర్రెలమందలు, ఆ ప్రదేశం నుండి యితరప్రాంతాలవారికి. గ్రామాలు వల్లి గ్రామంవద్ద సుమారు 50 ఆవులు, వందగొర్రెలవరకు చనిపోయినవి. జానపాడు [illegible] 200 [illegible] గొర్రెలు. మేకలు చనిపోయినవి. కలాపాడు గ్రామములో చెరువుకు గండిపడినందువలన, [illegible] తుమ్మలచెర్వు గ్రామంలోని చెరువుకు రావడంవల్ల ఆ చెరువు కట్టతెగి పెద్ద ప్రవాహంగా మారినది. దీనిమూలంగా మూర్వ, నారాకు పోయి పంటలు. ఇతరత్రా నాశనాలు కలిగినవి.

20 వ తేదీ నుండి కారంపూడి మీదుగా బస్సులు నడుచుచున్నవి. తుమ్మలచెర్వు గ్రామం మొదలు పిడుగురాళ్ళవరకు బస్ రూట్ ఇరువైపులా ఎక్కడ చూచిన చనిపోయిన ఆంధ్రకేరాలు గుట్టలు గుట్టలుగా పడి దుర్వాసనతో వున్నవి. కొంతమంది కనిపోయిన గొర్రెల, మేకల చర్మాలకొరకు ఎక్కడ పడితే అక్కడ చర్మాలు ఒలిచి కళేబరాలు పడిపెట్టినారు.

పిడుగురాళ్ళ గ్రామంచుట్టూ ఇని కుప్పలు చెత్తలుగా పడివున్నవి. పంచాయితీబోర్డు వాళ్ళతో చెప్పగా కొంతమేరకు తీయించినారు. గ్రామాలలో యెక్కడ చూచిన పడిపోయిన మిద్దెలు. గుడిసెలు. చెరువులకు గండ్లు వున్నవి. మిర్చి పంటంగా యీ తాలూకాలో ఆరోగ్య శాఖవారు ముందు జాగ్రత్తకోసం తగు చర్యలు తీసుకోవలసివుంది.

కతెవరంలో నష్టం

తెనాలి తాలూకా కతెవరంలో సుమారు 200 గొర్రెలు చనిపోయినవి. వేసవికాలంలో మేత కొరకు వల్లూరు ప్రాంతం నుండి గొర్రెలు ఇక్కడికి రావడం అలవాటు. ఈ సంవత్సరం వచ్చిన 4 వేల గొర్రెలలో 200 వరకు మృతి చెందాయి.

గ్రామం చెరువులవున్న పొలాలన్నీ నష్టపోవడ్లాగా కన్పిస్తున్నవి. గ్రామంలోని నీరు బయటికి పోకపోవడంతో. నీరు ఇళ్ళలోకి ఎగరట్టుగా వుంది. కోసి పనిమీద లేక కుప్పలుగా వున్న దాన్యాలన్నీ నష్టానికి గురయింది. పొలాలలో వేసిన కుప్పలు పైభాగం తప్ప మిగతా ఏమీ నీటిలో కప్పుకోవడం లేదు.

తిరువూరు తాలూకా ఊటుకూరులో బీభత్సం

తిరువూరు సమితి ఊటుకూరు గ్రామంలో ఏడు రోజులు వరక

ఇరిగేషన్‌కు అదనపు నిధులు

నీటి పారుదల శాఖా మంత్రుల సమావేశం తీర్మానం

న్యూఢిల్లీ, మే 28

ఆర్థిక కమిషన్, ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రణాళికను నిమిత్తం లేకుండా రాష్ట్ర ఇరిగేషన్ పథకాలకు కేటాయించిన అదనపు నిధులను సమకూర్చాలని ఇక్కడ జరిగిన సమావేశం రాష్ట్ర ఇరిగేషన్, విద్యుత్ మంత్రులను సమావేశం నిన్న తీర్మానించింది.

అధికోత్పత్తి పెంపుదలను, నిరుద్యోగ నిర్మూలనలను త్వరితంగా చేసే ప్రాథమిక అవసరాలను అదనపు నిధులు రాష్ట్రాలకు అవసరమని సమావేశం భావించింది.

పథకాల ప్రణాళికలో నీటిపారుదల, విద్యుత్ అవసరాలను కేటాయించిన నిధులు చాలవని మంత్రులు భావించారు.

ఇరిగేషన్ పథకాల అమలుకు వెన్నుదట్టి హెచ్చింపు తప్పనిసరియని సమావేశం భావించింది. ఈ మేరకు వచ్చే ఆర్థిక సంవత్సరం ఎదుర్కొనేందుకు అంతరాష్ట్ర జోనల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని సమావేశం తీర్మానించింది.

బృహత్తర ఇరిగేషన్ పథకాలున్న కొన్ని రాష్ట్రాలలో వసూలు చేసే రెవిన్యూ అన్ని ఖర్చులకు సరిపోవని, 2 లేదా 3 శాతం వడ్డీమీద ఇరిగేషన్ పథకాలకు అప్పులు మంజూరు చేయాలని సదస్సు తీర్మానించింది.

గత మూడు ప్రణాళికలలో చేపట్టిన నీటి పారుదల పథకాలు యింతవరకు పూర్తి కాలేదు. అందువల్ల ప్రాజెక్టులమీద వచ్చే ఉపయోగాలు, లాభాలు చేతికందకుండా పోతాయి.

నాల్గవ ప్రణాళికలో పూర్తికావలసియున్న నీటి పారుదల పథకాల కొరకై అదనపు నిధులు కేటాయించాలని ఒక తీర్మానంలో కోరింది.

పైనపు యిరిగేషన్ పథకాలకు సహాయాన్ని రు. 15 లక్షల నుండి 25 లక్షలకు పెంచాలి, కొండ ప్రాంతాలకు కేంద్ర సహాయం రు. 30 లక్షలు వుండాలని సదస్సు తీర్మానించింది.

• గాంధీ శతజయంత్యుత్సవాల సందర్భంగా ఒక లక్ష గ్రామాలను విద్యుద్దీకరణ చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక

విమానాల కొనుగోలుపై మంత్రివర్గ నిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, మే 27

భారత విమాన మార్గాలకు కావలసిన విదేశీ విమానాల కొనుగోలుపై ఒక నిర్ణయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తెలుపకపోవడం కూడా వాయిదా పడింది.

విమానాల సిఫార్సులపైన టూరిస్టు, పౌర సంబంధాల మంత్రిత్వశాఖ కేంద్ర మంత్రివర్గానికి డి సి-9 విమానాలను కొనుగోలుచేయాలని తెలిపింది. పౌరసంబంధాల మంత్రిత్వశాఖ సిఫార్సులను కేంద్ర మంత్రి మండలి పరిశీలించి ఈ విమానాలు 100 కు పైగా ప్రయాణీకులను మోసుకొని పోగలవు.

ఈ విషయంపై మంత్రివర్గంలో స్వల్ప విభేదాలు తలఎత్తాయి. సోవియట్ టి. యు. 134 విమానాలు కొనుగోలు చేయాలని కొందరుమంత్రులు సూచించగా ఇవిచిన్నవై నందున ధారళికు సరిపడవని మరికొందరు తిరస్కరించారు.

టూరిస్టు మంత్రి సంజీవ్ రెడ్డి మంత్రి వర్గం తన నిర్ణయాన్ని వాయిదా చేసుకొంది. డి. సి - 9 విమానాలు లాభదాయకమవునో కాదో టూరిస్టు మంత్రి తెలుసుకుంటారు.

మంత్రివర్గ ఉపసంఘం నివేదిక మేరకు యిదివరలో యీ సమస్యను పరిశీలించడం జరిగింది.

సీతానగరం వద్ద నిలుపు దోపిడీ

కాకినాడ, మే 28

గత ఆదివారం కృష్ణమ్మ అవతల ఒడ్డున సీతానగరంలోగల అంజనేయస్వామి గుడికి వెళ్ళిన ఒక వ్యక్తి నిలువుదోపిడీ జరిగినట్లు వచ్చిన ఫిర్యాదు పోలీసులకు తెలియవచ్చింది.

అయితే ఈ నిలువుదోపిడీ వ్యక్తిపై నాగపలుగుల వ్యక్తులు దాడిచేసి కత్తిమొనపెట్టి తమవుతామని బెదిరించి వస్త్రాలను వదలివచ్చినట్లు పోలీసులకు తెలియవచ్చింది.

కె. ఎల్. రావు అనే వ్యక్తి సీతానగరంలో గల అంజనేయస్వామి గుడికి గత ఆదివారం సాయంత్రం వెళ్ళాడు. వారు ప్రమాదకర కృష్ణలో దిగి కాళ్ళుచేతులు కడుక్కొంటుండగా నలుగురు వ్యక్తులు వచ్చి అతడ్ని బెదిరించి వస్త్రాలు తీసుకొని పారిపోయారని అతడు తెలిపాడు.

పోలీసులు ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

50 మంది తెలంగాణా సత్యాగ్రహుల అరెస్టు

హైదరాబాద్‌లో

హైదరాబాద్, మే 28

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం తెలంగాణా ప్రజాసమితి నేడు మూడవ రోజుకూడా సత్యాగ్రహం జరిపింది. ఈరోజు సత్యాగ్రహం జరిపిన 50 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఐదు బ్యారీలలో నాలుగు బ్యారీలు అబిడ్స్‌రోడ్‌లో మాజీ శాసన సభ్యులు శ్రీ డి. రామస్వామి, సత్యనారాయణ, పరూపటేల్, యిగుల అధ్యక్షతన సత్యాగ్రహం జరిపాయి.

చార్మినార్ ప్రాంతంలో సత్యాగ్రహం జరిపిన ఎదిమందికూడా అరెస్టయ్యారు.

మొత్తం ఈ రోజు ఇద్దరు బారికలలో సహా 50 మంది అరెస్టయ్యారు.

విజయవాడ లాడ్జింగ్‌లో శవం

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, మే 28

విజయవాడలో ఏలూరురోడ్ సెంటర్‌వద్ద ఒక లాడ్జింగ్‌లోని ఒక గదిలో నేడొక శవం కనుగొనబడింది. ఆ వ్యక్తి భౌతిక కాయం హోటల్ రూమ్‌లో బోర్లాపడి ఉండగా నేటి తెల్లవారుజామున కనుగొనబడింది. గదిలోపలి వస్తువులు తెరిచే ఉన్నాయి

ఆ వ్యక్తివద్ద నున్న బెంటెలిసేషన్ కార్డునుబట్టి అతను హెచ్.ఎం.టి. వాచ్ ఫ్యాక్టరీ సూపర్వైజర్‌గా పనిచేస్తున్నాడనీ, అతడి పేరు జి. ఎస్. ఎస్. మోహనరావు అనీ తెలియవచ్చింది. హైదరాబాద్‌లోని సనత్‌నగర్ ఇతని నివాసమని కూడా తెలిసింది. శవం కాళ్ళవద్ద తెల్లని వస్త్రం కప్పి వుంటుందనీ పోలీసు వర్గాలు తెలియజేశారు.

భౌతిక దేహాన్ని శవ పరీక్షకు పంపారు.

ఈ వ్యక్తి తండ్రి సూర్యాపేటలో టీచర్‌గా పని చేస్తున్నారని, వారికి 90 ఎకరాల ఆస్తి ఉందనీ తలిదండ్రులకు ఒక్కడే కొడుకనీ కూడా తెలియవచ్చింది. ఈ వ్యక్తి బందువులు నేడు విజయవాడ వచ్చారు. వర్కింగ్ జర్నలిస్టు ఇన్‌స్పెక్టర్ శ్రీ నాగయ్య ఆధ్వర్యంలో యిన్ స్పెక్టర్ శ్రీ నాగయ్య ఆధ్వర్యంలో యిన్ స్పెక్టర్ శ్రీ నాగయ్య ఆధ్వర్యంలో సబ్ యిన్‌స్పెక్టర్ శ్రీ శోభనాచలం ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

'మంత్రుల స్థానాలకు విద్యార్థులు త్యాగం చెయ్యరు'

హైదరాబాద్, మే 26

అవినీతిమయులైన, అసంతృప్తివయులైన మాజీమంత్రుల స్థానాలకి, అహంకారానికి అనుకూలంగానూ తాము త్యాగాలు చెయ్యలేమనే అంశాన్ని హైదరాబాదులోని న్యూ టౌన్‌హాలింగ్ హైస్కూలు విద్యార్థులు నిర్ణయించినట్లు ఆ స్కూల్ విద్యార్థి నాయకుడు శ్రీ నరసింగరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

వారు పరీక్షలకు హాజరు కానట్లయితే, పూర్తిగా ఒక సంవత్సరంపాటు ఏవిద్యోగం లేకుండా వుండిపోతారనీ, అదేసమయంలో దేశంలోని యితర ప్రాంతాల విద్యార్థులకు నాంతేక స్కూళ్ళలోనూ, కళాశాలల్లోనూ సీట్లు సంపాదిస్తారనీ తాము తెలిపారు.

హెచ్. ఎస్. సి: యస్. యస్. సి: హెచ్. యస్. ఎం. పి. వగైరా ప్రభుత్వ పరీక్షలన్నీ యీ సంవత్సరం ప్రశ్న పత్రాలు మారుతూనే వుండడంతో విద్యార్థులు పరీక్షలలో విజయం సాధించడం కష్టమవుతుందని తెలిపారు.

మే 28 ఉదయం 9 గంటలకు లేడీ హైదరీకట్టు వద్ద నుండి టోలీచౌకి వరకు ఊరేగింపుగా వెళ్ళనున్నట్లు విద్యార్థులందరికీ తాము ప్రకటించారు.

విద్యార్థులు తమ స్నేహితులను కూడా ఊరేగింపుకు తీసుకు రావలసిందిగా కోరారు.

తెలంగాణా ఆందోళన విరమణకై విజ్ఞప్తి

హైదరాబాద్, మే 26

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన తుఫాను వీభత్సంవల్ల, సంభవించిన కష్టాలను ఎదుర్కోడానికి వీలుగా, అన్ని ఆందోళనలకు స్వస్తిచెప్పి, మానవతా వాతావరణం సృష్టించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కొండ ప్రజల సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ తాకూర్ వి. హరిప్రసాద్ నేడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కొన్నిజిల్లాలు తుఫాన్ వరద వీభత్సానికి గురి అయి వుండగా, ప్రభుత్వ పాలనను సంతృప్తిపరచేస్తామనీ, రక్షణం అనుగుణంగా సంతృప్తిపరచేస్తామనీ, ప్రత్యేక తెలంగాణా నాయకులు తెలిపిందడం విచారకరమని ఆయన తెలియచేశారు.

ఈస్మానియా విశ్వవిద్యాలయపోరం అభినందనలు

హైదరాబాద్, మే 26

ఉస్మానియా విశ్వవిద్యాలయ పోరం చేసిన విజ్ఞప్తికి విద్యార్థులు తలిదండ్రులు ప్రదర్శించినసమయోచిత పోరం అభినందనలు తెలియచేసినది. పోరం సిబ్బంది కార్యదర్శి, 1969 మే 28 ఉదయం 9 గంటలకు లేడీ హైదర్‌గూడ్స్ బువద్ద ప్రదర్శనకు తరలిరావలసిందిగా తమ ప్రతినిధులను పంపారు.

కళాశాలను తిరిగి తెరచి, పరీక్షలు నిర్వహించవలసిందిగా అధికారుల వద్దనే రాయబారం చెయ్యవలసిందిగా తలిదండ్రులను కోరడం జరిగింది.

విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా చర్యలు తీసుకున్నందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులను కాంగ్రెసు శాసన సభ్యులు శ్రీ కె.రామిరెడ్డి, వెంకటరెడ్డి అభినందించారు.

కళాశాలను తిరిగి తెరిపించుటలో చొరవ ప్రదర్శించినందుకు ప్రజా సమైక్య సంఘటన విద్యార్థులను అభినందిస్తూ ఒక ప్రకటన చేసింది.

ఉపాధ్యాయులకు సహాయానికై విజ్ఞప్తి

నెల్లూరు, మే 27

రాష్ట్రంలో సంభవించిన తుఫాను వీభత్సం దృష్ట్యా ఉపాధ్యాయులందరికీ ఎట్టి విచక్షణ చూపకుండా మూడు నెలల వేతనం అడ్వాన్సుగా యివ్వ అదుకోవలసిందిగా గుంటూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. జీవన్ నేడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు శాసనసభ్యులపై క్రమశిక్షణా చర్య

శ్రీ కొండా లక్ష్మణ్ ఖండన

హైదరాబాద్, మే 28

అనుగుడు కాంగ్రెసు శాసన సభ్యులపై ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం తీసుకున్న క్రమశిక్షణా చర్యలకు తమకు సంబంధం లేదని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు పత్రికాప్రకటనలో తెలియజేశారు.

వారిని కాంగ్రెసు సభ్యులనే తాము పరిగణిస్తామని, తెలంగాణా కాంగ్రెసుకమిటీ పిలుపునివ్వడం వారిని ఆశ్చర్యపరిచిందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలిపారు.

ప్రభుత్వానికి హెచ్చరిక

రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గం అనుసరిస్తున్న తీరు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య అంతర్యుద్ధాన్ని రెచ్చగొడుతున్నారని శ్రీ కొండా లక్ష్మణ్ హెచ్చరించారు.

రెంటు పాసింజరు రైళ్ళ రాకపోకల పునరుద్ధరణ

విజయవాడ, మే 28

గుంటూరు-గుంటూరు పాసింజర్ రాకపోకలు నేటి నుంచి పునరుద్ధరించబడ్డాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్రలో రాకెట్ ప్రయోగ కేంద్రం

మద్రాసు, మే 27

ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా శ్రీహరికోట దీవిలో సంవత్సరం లోపల రెండవ రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలియ వస్తున్నది.

తుంబా రాకెట్ కేంద్రంలో కంటే ఈ కేంద్రంనుండి పెద్ద రాకెట్లను ప్రయోగించేందుకు వీలుగా యీ కేంద్రాన్ని అభివృద్ధిపరచేందుకు పథకం తయారు చేయబడుతోంది.

నాలుగేడు సంవత్సరాలలో ఉపగ్రహ ప్రయోగ కేంద్రంగాను తన్నాటి అంతరిక్ష పరిశోధనకే కాకుండా ప్రయోగించేందుకు వీలుగా ఆ కేంద్రం అభివృద్ధి పరచబడుతుంది.

కేరళలోని తుంబా, పాండిచేరి ప్రాంతాలకు మరికొంత దూరం ఎగురుకలిగే కేంద్రంగాను, దానికు సంబంధించిన పరిశోధనలకు ఉపయోగపడే విధంగా పెద్ద పెద్ద రాకెట్ ప్రయోగాలకు వీలైన ప్రాంతం దానికి లేకపోవడం సంతృప్తికరమైనది. రేపటి కర్తవ్యం ప్రొఫెసర్ ఎం. జి. కె. మేనన్ నేడు పి. టి. ఐ.కి తెలిపారు.

శ్రీహరికోట ప్రాంతంలో అడవి చెట్టు మరుగుగా వున్నారని, అక్కడి నమ్మకంలో ఏ పరమైన అడ్డంకులు లేకుండా ఇక్కడ వుంచనీ అన్నారు.

అంతేకాదు, పశ్చిమ తీరంలోకి, యాత్ర తీరం ఉపగ్రహాల ప్రయోగానికి మరింత లాభకరం అనికూడా ఆయన అన్నారు.

అమెరికా దురాక్రమణ చర్యలు

కాకినాడ లండన

కాకినాడ, మే 28

వియత్నాంలో అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ చర్యలు మరింత తీవ్రతరంగా కొనసాగుతున్నాయని ప్రపంచంలోని దేశాలన్నింటికీ తీవ్రతరంగా కలిగిస్తున్నవని సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ గారు ఇక్కడ చెప్పారు.

అట్టడుగు ప్రధాని నూర్ అహ్మద్ ఎదురుగా నిన్న రాత్రి ఇక్కడ కోసిగిన్ మాట్లాడుతూ సార్వత్రిక శాంతి చర్చలు అనుకూలమైన అభివృద్ధిని సాధించవలసి వస్తుందని.

అమెరికా యుద్ధమైన దారుణ విధ్వంసక్రియలు ప్రతిపాదనలకు దురుద్దేశపూర్వకమైన రెండోధోరణం కూడా తగు సహకారాన్ని మిత్ర లేదని ఆయన చెప్పారు.

వియత్నామ్ పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఇజ్రాయిల్ తీవ్రవాదులు సామ్రాజ్యవాదుల సహకారంతో సంపన్న పరిస్థితులన్నీ ఉన్నాయని చెప్పారు.

సోవియట్ అప్పటి సంబంధాలు, పరస్పర లేదీలేవని. అప్పటి రాజ ఇజ్రాయిల్ పోర్టోర్కో సంబంధ సందేశంలో తెలిపారు ఇదుడేశాల దౌత్య సంబంధాల నెలకొల్పి 50 వ వార్షికోత్సవం సందర్భంగా పోర్టోర్కో ఆ సందేశం పంపారు.

ఏమిన్న రాజకీయ సామాజిక వ్యవస్థలు గల దేశాలు మధ్య సహకారానికి సోవియట్ అప్పటి సంబంధాలు ఒక దక్కటి తరాలకు జరుగుతాయని ఇజ్రాయిల్ పంపిన సందేశంలో తెలిపారు.

సోవియట్-అప్పటి మైత్రీ సంబంధాలు

పోర్టోర్కో అభిభాషణ

మాస్కో, మే 21

సోవియట్ యూనియన్ - అప్పటి సామ్రాజ్యాల మధ్య సరిహద్దు "శాంతి, మైత్రీ సంబంధాలు" ప్రతీక అని సోవియట్ అధ్యక్షులు నికోలాయ్ పోడ్గార్నీ పేర్కొన్నారు.

సోవియట్ అప్పటి స్థితిగతులు మధ్య సరిహద్దు "శాంతి, మైత్రీ సంబంధాలు" ప్రతీక అని సోవియట్ అధ్యక్షులు నికోలాయ్ పోడ్గార్నీ పేర్కొన్నారు.

అట్టడుగు ప్రధాని నూర్ అహ్మద్ ఎదురుగా నిన్న రాత్రి ఇక్కడ కోసిగిన్ మాట్లాడుతూ సార్వత్రిక శాంతి చర్చలు అనుకూలమైన అభివృద్ధిని సాధించవలసి వస్తుందని.

అట్టడుగు యుద్ధమైన దారుణ విధ్వంసక్రియలు ప్రతిపాదనలకు దురుద్దేశపూర్వకమైన రెండోధోరణం కూడా తగు సహకారాన్ని మిత్ర లేదని అన్నారు.

వియత్నామ్ పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఇజ్రాయిల్ తీవ్రవాదులు సామ్రాజ్యవాదుల సహకారంతో సంపన్న పరిస్థితులన్నీ ఉన్నాయని చెప్పారు.

సోవియట్ అప్పటి సంబంధాలు, పరస్పర లేదీలేవని. అప్పటి రాజ ఇజ్రాయిల్ పోర్టోర్కో సంబంధ సందేశంలో తెలిపారు ఇదుడేశాల దౌత్య సంబంధాల నెలకొల్పి 50 వ వార్షికోత్సవం సందర్భంగా పోర్టోర్కో ఆ సందేశం పంపారు.

ఏమిన్న రాజకీయ సామాజిక వ్యవస్థలు గల దేశాలు మధ్య సహకారానికి సోవియట్ అప్పటి సంబంధాలు ఒక దక్కటి తరాలకు జరుగుతాయని ఇజ్రాయిల్ పంపిన సందేశంలో తెలిపారు.

ఎన్. జి. ఓ, టీచర్సు యూనియన్ రద్దుకు ఖండన

వివిధ ఉద్యోగుల సంఘాలచే

హైదరాబాద్, మే 28

తెలంగాణా ఎన్. జి. ఓ సంఘం, రాష్ట్ర టీచర్సు యూనియన్‌ల గుర్తింపును ప్రభుత్వం ఉపసంహరించడాన్ని రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు వి. శ్రీదయ్య, మహమ్మద్ ఇస్మాయిల్ తీవ్రంగా ఖండించారు. దీనితో లక్షలాది తెలంగాణా ఉద్యోగులు, తమ కోర్కెల విషయంలో ప్రభుత్వంతో ప్రాతినిధ్యం కోల్పోతారన్నారు. శ్రీ అమోన్‌ను బర్తరఫ్ చేయడం అసాధారణ చర్య అనీ, ఈ రాష్ట్రంలో అలాంటిది ఇంతవరకూ జరగలేదని పేర్కొన్నారు.

గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రభుత్వం వివిధ సంస్థలతో చర్చలు జరపాలన్నారు.

రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘం ఖండన

తెలంగాణా ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఆర్. అమోన్‌ను సస్పెండు చేయడం తొలగించడాన్ని రాష్ట్ర వైద్యోగుల సంఘం కార్యదర్శులు శ్రీయుతులు కె. సత్యన్నా, జి. రామచంద్రన్ తీవ్రంగా ఖండించారు.

ఉషా

డీజిల్ ఇంజను పంపు సెట్టుతో మీ పొలములో బంగారం పండించండి



"ఉషా" 5. మరియు 8.5 హార్స్ పవర్ 1500 ఆర్ పి. యమ్. నిలువు. నీటి చేత చల్లబడే డీజిల్ ఇంజన్ పంపు సెట్లు "ఉషా" మరియు ఇతర ప్రాంతాల్లో పైజు పంపులకు కూడా ఉపయోగపడును.

ప్రభుత్వము వారిచే అమోదింపబడినది

ఆంధ్ర ప్రదేశ్‌లో తయారు చేయబడినది.

శ్రీరాం రెఫ్రిజిరేషన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
188/184, రాష్ట్రపతి రోడ్,
సికింద్రాబాద్-3 (ఆంధ్రప్రదేశ్) ఫోను నెంబరు : 75330.

సన్‌లైట్ వల్ల ప్రతిమాటూ మీ బట్టలు అతికాంతిగా ఉతుకబడును



సన్‌లైట్ సబ్బును వాడండి, మరి మీరు మారేదేమనా...అదేనండి మీ కాంతిగా ఉతుకుతుంది. సన్‌లైట్ సబ్బుతో ఉతికినా ఉతుకుతునేనా మీ బట్టలు అతి కాంతిగా వుంటాయి! సన్‌లైట్ సబ్బును కొట్టగా దుద్దితే చాలు మురికిలకొలదీ సురగ వస్తుంది. ఆ సురగతోటే మీ బట్టలను ఎంతోశ్రమగానూ...హాయిగా కాంతిగానూ వుంచుతుంది. మీ బట్టలు అప్పటికీ సన్‌లైట్ సబ్బుతో ఉతకండి.

మారు రోజూ ఉపయోగించే బట్టలను సన్‌లైట్‌తో ఉతకండి

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్

ఇరిగేషన్ మంత్రుల సమావేశం

నిశిత పరిశీలన

[న పెళ్లి తరువాయి]

మార్క్సిస్టు పార్టీ పేర్కొన్నది. ప్రజాతంత్ర పద్ధతిపై నాయకుల్ని ఎన్నుకునే పద్ధతిపైనే అన్నదు జాతీయస్వాతంత్ర్యపోరాటం జరిపిన యుద్ధంలో చైనా విధానం దారుణం. అర్థమయ్యే కనపెనుకనే మార్క్సిస్టు పార్టీ ప్రకటనలో పేర్కొన్నారని.

అభివృద్ధి చెందని చైనా వంటి దేశంలో సామ్రాజ్యవాదులతో పోరాడి నిర్మించాలనే చైనా కమ్యూనిస్టుపార్టీ పంథాపై పొలిట్ బ్యూరో ఆందోళన వెలిబుచ్చింది. అటువంటి పంథా ప్రపంచ సామ్యవాదంగా సోవియట్, కమ్యూనిజం నిర్మాణంలో మార్క్సిస్టు, లెనినిస్టు లక్ష్యానికి అవరోధమనుండి వేయకుండా వుంటుంది.

ఉత్పాదకశక్తులు వాటి అభివృద్ధిస్థాయిని నిర్ణయించేవి. సోషలిజం, కమ్యూనిజాలను నిర్మించేవర్గం అవసరమయినంతగా పటిష్టవంతం చెందింది లేనిది పరిగణనలోకి తీసుకోకుండా ఏ దేశానికి ఆ దేశంలో సోషలిజం నిర్మించాలనే సిద్ధాంతం చైనాఅవగాహనలో పొరపాటుగనే పొలిట్ బ్యూరో పేర్కొన్నది.

పటిష్టమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మించటానికి సమర్థవంతమైనదిగా నిరూపించబడిన ప్రస్తుత పార్టీ నిబంధనావళిని ఎందుకు రద్దుచేసిందీ చైనా కమ్యూనిస్టుపార్టీ వివరించలేదని పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది. చైనా కమ్యూనిస్టుపార్టీ రాజకీయ నిబద్ధతను పొలిట్ బ్యూరో పరిశీలించి, మావో సేటుంగ్ ఆలోచన సిద్ధాంతాల పరిశోధనలుగా పేర్కొనబడిన అంశాలను ప్రస్తావిస్తూ, ఈ పరిశోధనలు కొత్తవిగనీ, వాటిని మావోసేటుంగ్ రూపొందించలేదని మార్క్సిస్టుపార్టీ పేర్కొన్నది.

గ్రామీణవర్గ నియంతృత్వం క్రింద విప్లవాన్ని కొనసాగించాలనే సిద్ధాంతాన్ని మావోసేటుంగ్ రూపొందించారని పేర్కొనడం అసమంజసమంటూ, ఈ సమస్యపై లెనిన్ చెప్పిన భాగాలను మార్క్సిస్టు పార్టీ గుర్తుచేసింది.

వర్గపోరాటాన్ని కొనసాగించాలనే లెనినిస్టు అవగాహనను ముందుకు తీసుకుపోయేందుకు చైనా కమ్యూనిస్టుపార్టీ జరుపుతున్న పోరాటాన్ని మార్క్సిస్టుపార్టీ అభినందించింది. గ్రామీణవర్గం అధికారాన్ని హస్తగతం చేసుకున్న తరువాత సోషలిస్టు సమాజాన్ని పునర్నిర్మించేందుకు సంవత్సరాలతరబడి వర్గ పోరాటాలను నిర్వహించాలని, బహుశా కొన్ని సందర్భాలలో ఇవి తీవ్రతరం కావచ్చునని చెప్పినట్టు అవగాహనను ముందుకు తీసుకుపోతున్నందుకు మార్క్సిస్టుపార్టీ తమప్రకటనలోనే సాపార్టీని ప్రశంసించింది. లెనినిస్టు అవగాహనపై రివిజనిస్టులు దాడి జరుపుతున్న సమయంలో చైనా పార్టీ నిర్వహిస్తున్న పోరాటం చాలా ముఖ్యమైనదని పొలిట్ బ్యూరో పేర్కొన్నది.

వరద ప్రాంతాలలో పార్లమెంటు బృందం పర్యటన

న్యూఢిల్లీ, మే 28

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 10 మంది పార్లమెంటు సభ్యులబృందం ఇటీవల సంభవించిన తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటిస్తుంది.

ఈ బృందంలో రవాణా, నౌకాయానశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య, శ్రీయుతులు యమ్. తిరుపతిరావు, కె. నారాయణరావు వున్నారు. ఈ బృందం జూన్ 1 వ తేదీన గుంటూరుకు బయలుదేరుతుంది. వరదలవల్ల దెబ్బతిన్న జిల్లాలలో పర్యటించి తుఫానువల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తారు.

సోషలిస్టు దేశాలతో సంబంధాలకు కృషి

సూడాన్ నూతన ప్రధాని స్పష్టీకరణ

కార్టూమ్, మే 28

ఇదివరకటి సూడాన్ అభివృద్ధి నిరోధక ప్రభుత్వం పశ్చిమ రాజ్యాల, పెట్టుబడిదారీ దేశాలకి లొంగిపోయిందనీ ప్రస్తుత విప్లవ సూడాన్ ప్రభుత్వ ప్రధాని అబుబకర్ అవాదుల్లా చెప్పారు.

తమ ప్రభుత్వం అరబ్, యితరసోషలిస్టు దేశాలతో ఆర్థిక సంబంధాలను దౌత్యపరమైన సంబంధాలద్వారా పెంచగలుగుట కోసం కృషిచేస్తుందని అవాదుల్లా ప్రకటించినట్లు అధికారిక వార్తా సంస్థ సూడాన్ న్యూస్ ఏజెన్సీ అని పేర్కొన్నట్లు కార్టూమ్ రేడియో అని పేర్కొన్నారు.

వరుస ఆదివారం వ్యతిరేకంగా జరిపిన విప్లవ పోరాటాలను తమ ప్రభుత్వం అంగీకరించి నిలుస్తుందని ఆయన అన్నారు.

సూడాన్ నూతన ప్రభుత్వం కమ్యూనిస్టు లేదా కమ్యూనిస్టుల ఆధిపత్యంలోనున్న ప్రభుత్వం అనే వాదనను సూడాన్ క్రొత్త పాలకులు తిరస్కరించారు. ఈమధ్యనే జరిపిన ఎన్నికలలో పాల్గొన్న అభివృద్ధి నిరోధక పార్టీలు ఎదిమందికూడా అరెస్టయ్యారు.

మొత్తం ఈ రోజు ఇద్దరు బారికలలో సహా 50 మంది అరెస్టయ్యారు.

వ్యతిరేక వైఖరితోపాటు పాలస్తీనాలోని ఆరబ్‌లకు తన వాయిస్సు కొనసాగిస్తామని చెప్పింది.

30 మంది పిలేకీ రాయబారులకు తమ క్రొత్త ప్రభుత్వ విధానాలను అబాదుల్లా వివరించారు.

సూడాన్ రివల్యూషనరీ యిక్కడుండు సూడాన్ కమ్యూనిస్టు రివర్గా విలువలుకలిగిన అయిన చెప్పారు. తెలుగులో అనే వరకు ఎందుకు చేర్చవలసి వచ్చిందో చెబుతూ అబాదుల్లా ప్రజల అభిప్రాయాన్ని ప్రజల పక్షంగా ఉపయోగించి సూడాన్ కమ్యూనిస్టు రివర్గా అని పిలువాలని చెప్పారు.

వరుస ఆదివారం వ్యతిరేకంగా జరిపిన విప్లవ పోరాటాలను తమ ప్రభుత్వం అంగీకరించి నిలుస్తుందని ఆయన అన్నారు.

సూడాన్ నూతన ప్రభుత్వం కమ్యూనిస్టు లేదా కమ్యూనిస్టుల ఆధిపత్యంలోనున్న ప్రభుత్వం అనే వాదనను సూడాన్ క్రొత్త పాలకులు తిరస్కరించారు. ఈమధ్యనే జరిపిన ఎన్నికలలో పాల్గొన్న అభివృద్ధి నిరోధక పార్టీలు ఎదిమందికూడా అరెస్టయ్యారు.

మొత్తం ఈ రోజు ఇద్దరు బారికలలో సహా 50 మంది అరెస్టయ్యారు.

సోషలిస్టు దేశాలతో సంబంధాలకు కృషి చేస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లు సూడాన్ రేడియో తెలిపింది.

నేడే ఉదయంఆటతో ప్రారంభం

వాణీమహల్ – బైజాన్
విజయ టాకీస్ – కాకినాడ
విశ్వశాంతి – ఏలూరు

సాధు ఔర్ సైతాన్

(రంగుల చిత్రం)

మెహమూద్, భారతి, కిషోర్‌కుమార్
విజయలలిత, ఓంప్రకాష్, ప్రాణ్.

సంగీతం : లక్ష్మీకాంత్‌ప్యారేలాల్
దర్శకత్వం : ఎ. భీమ్‌సింగ్.

—శ్రీ నటరాజ్ రిలీజ్

త్వరలో

ఎన్.ఆర్.కె పిక్చర్సు వారి – భీష్మపర్వం

"రవీంద్ర సరోవర్ వద్ద మానభంగఘటనలు జరగలేదు"

విచారణ కమిషన్ ముందు అసిస్టెంట్ ఇంజనీర్ సాక్ష్యం

కలకత్తా, మే 26

రవీంద్ర సరోవర్ స్టేడియం వద్ద ఏప్రిల్ 6 వ తేదీన ఏ స్త్రీ మానభంగం జరగలేదు కాని, అచటగా సరోవరంగాని జరగలేదని కలకత్తా అభివృద్ధి ట్రస్టు చీఫ్ అసిస్టెంట్ ఇంజనీర్ సాక్ష్యం తెలియచేశాడు.

ఏప్రిల్ 6 వ తేదీ రాత్రి సరోవర్ స్టేడియంలో జరిగిన సంగీత ప్రదర్శన సందర్భంగా అల్లరులు జరగటంతో పోలీసులు బాష్పవాయువును ప్రయోగించింది. పరిస్థితి అదుపులో పెట్టేందుకు కాల్పులు జరపవలసి వచ్చింది.

అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ పరేష్ నారాయణ్ మైత్రా విచారణ కమిషన్ ముందు సాక్ష్యం యిస్తూ ఏప్రిల్ 6 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు స్టేడియం వద్ద తాను డ్యూటీలో వున్నానని అన్నాడు. రెండవరోజు ఉదయం 7 గంటలకు స్టేడియంలోని ఒక అపీసుకు పోయానని శ్రీ మైత్రా అన్నాడు. స్టేడియం చుట్టు తిరిగి అంతా పరిశీలించానని. స్టేడియం ప్రాంతంలో కాని, స్టేడియం ఇనుపకంచెకు కాని ఎటువంటి తగలబడిన ఆనవాళ్లు కనుగొనలేదని అన్నాడు.

రవీంద్రసరోవర్ స్టేడియం, కలకత్తా అభివృద్ధి ట్రస్టుకు చెందినది.

స్టేడియం ఆవరణలో కలకత్తా అభివృద్ధి ట్రస్టు అధికారులు అనేకమంది జనం, పోలీసు సిబ్బంది కూడా చిందరవందరగా పరిగెడుతూ కనుగొన్నారని శ్రీ మైత్రా తెలియచేశాడు.

స్టేడియం ఆవరణలో కాని బయటకాని స్త్రీలపై మానభంగం జరిగినట్లు ఏప్రిల్ 6 వ తేదీనకాని 7 వ తేదీన కాని ఆ కమిషన్ కాని కలకత్తా అభివృద్ధి ట్రస్టుగాళ్ళలోగాని ఎటువంటి ఫిర్యాదు చేయలేదని మైత్రా అన్నాడు.

పౌర నివారణ కమిటీకి ఒక "పార్టీ"గా పరిగణించవలసిన అంశం ముందుచేసిన అభ్యర్థనను న్యాయమూర్తి శ్రీ మోహన్ త్రోసి పుచ్చాడు.

కమిషన్ ముందు సాక్ష్యం చెప్పేందుకు హాజరవుతున్న 8 కమిటీలలో పౌర విచారణ కమిటీ ఒకటి.

సరోవర్ మైదానం చూడాలని పేర్కొంటున్న న్యాయవాది సాక్ష్యం చెప్పవలసినదిగా కోరుతూ లేఖ రాయాలని కమిషన్ నిర్ణయించింది.

ఏప్రిల్ 6 వ తేదీ రాత్రి స్టేడియం వద్ద ఏ మార్పులను ఆ రోజు మీరు తెలుసుకోవాలనే ఉత్సాహం కలకత్తా ప్రజలకు. మొత్తం దేశ ప్రజలకు వుంటుందని న్యాయమూర్తి అన్నాడు.

బెంగాల్ మంత్రి వర్గంలో చేరరాదని పి. యస్.పి. నిర్ణయం

మైసూరు, మే 26

పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన మంత్రి వర్గంలో చేరరాదని ప్రజా సోషలిస్టుపార్టీ పార్టీకి కార్యవర్గం నేడిక్కడ నిర్ణయించింది.

పార్టీ ఆదేశాలను తిరస్కరించి ఐక్య సంఘటనలో చేరిన నలుగురు శాసనసభ్యులు, మరొక 8 మందిపై అంతకుపూర్వం ప్రదర్శించిన కార్యదక్షత శ్రీ ప్రేమ్‌నాథ్ తీసుకున్న చర్యలను కార్యవర్గం దృఢీకరించింది. పార్టీ సభ్యత్వంనుండి ఐక్యసంఘటనలో చేరిన వారిని శ్రీ భాసిన్ సస్పెండ్ చేసిన విషయం పాఠకులకు విదితమే.

దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను నిర్మాణాత్మకంగా ఎదుర్కొనవలసిందిగా కార్యవర్గం యువజనులకు విజ్ఞప్తి చేసింది. ఇందుకు పార్టీ పూర్తి సహకారం పూర్తిగా వుంటుందని కార్యవర్గం ప్రకటించింది.

బంజరు పోరాటం

ఎస్. ఎస్. పి. పిలుపు

మీరట్, మే 26

బంజరు భూములను పంచలేని పేదలకు కొన్నిచోట్ల కోటా నిర్ణయించి పోరాడుతూ పేద వ్యవసాయ కార్మికులు సమకూర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఎస్. ఎస్. పి. రాష్ట్ర కార్యదర్శి సమావేశంలో మాట్లాడుతూ ఒక తీర్మానం నడిక్కడ చేయబడింది. వచ్చే సమావేశంలో పార్టీ మెజారిటీ మరియు పెద్ద ప్రజా ప్రదర్శన జరపవలసిన అవసరం పిలుపునిచ్చింది.

ప్రభుత్వ నిర్మాణంలోనున్న మైనారిటీ జాతులకు, ఆదివాసులకు, హరిజనులకు పెట్టుబడిని యివ్వాలని పిలుపు కోరుతున్నారు.

పార్టీ శిక్షణాలను వక్తిత్వాలను ప్రదాన కార్యదర్శి శ్రీ అజాద్ ఛెన్నారెడ్డి (యం.పి.) నిర్వహించారు.

కేరళ ఆర్థికమంత్రి శ్రీ సి. కె. కుంజు రామిరామా చేయడం వల్ల యస్. యస్. పి హస్తం ప్రకటించింది. తదుపరి ఆరోపణ జరిగినట్లయితే అలా రాజీనామా చేయడం సమంజసమని పార్టీ భావించింది. ప్రతి రాష్ట్రంలోను యిలాంటి దర్యాప్తు కమిటీలు ఏర్పాటు చేయాలని పార్టీ కోరింది. అవినీతిని అరికట్టేందుకు కానీ, దూరంగా వుండాలని ప్రజలు అప్పుడు సమావేశం కోరింది.

సోషలిస్టు నిబంధన ప్రణాళిక మరుపాయి దాను రచించేందుకు సంయుక్త సోషలిస్టు పార్టీ నేడు 11 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పరచింది. రాజస్థాన్‌లో కరువు పరిస్థితులపై శ్రీ పి. త్రి పాఠీ సమర్పించిన నివేదికను కమిటీ పరిశీలించింది.

ఆర్థికంగా లాభపాటిగాని ఆస్తిపై పన్ను మినహాయించాలని కాంగ్రెసేతర ప్రభుత్వాలకు ముఖ్యంగా కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడులను పార్టీ కోరింది.

రాజ్‌నారాయణ్ విజ్ఞప్తి

ప్రభుత్వం పార్లమెంటు సమ్మేళన దినం సత్యం పెంపుదలకు వ్యతిరేకంగా మహోద్యమాన్ని ప్రారంభించాలని యస్. యస్. పి నాయకులు శ్రీ రాజ్‌నారాయణ్ ప్రజలకు నేడు విజ్ఞప్తి చేశారు.

రంగని ఆదాయం పెంచగలదేపార్లమెంటు సభ్యుల దినభత్యం పెంచడంవల్ల పెరుగుతుందేమో వుండదని యూపీ అధ్యక్షులు. శ్రీ రాజ్‌నారాయణ్ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు.

యూపీలో విరుద్ధాభిప్రాయాన్ని రగుల్కొలిపేందుకు దారతవిద్యావిధానాన్ని శ్రీ మధులిమాయే తూర్చారట్టాడు.

శ్రీ రవిరాయ్ ప్రభృతులు ఆ సభలో మాట్లాడారు.





57 వ రోజు

రాయలసీమలో "షత్రంజ్" మరియు "ఇంతకామ్" కలరు చిత్రాల రీజనల్ రైట్స్‌కై సంప్రతించండి :

శ్రీ వెంకటరమణా పిక్చర్స్, విజయవాడ. 3. ఫోన్ : 7459

చలన చిత్రాకాశాన 'ధ్రువతారా' పద్మశ్రీ నాగేశ్వరరావుకు చలన చిత్ర కుటుంబ సభ్యులు గౌరవాభిమానాలతో సమర్పించు ఆదర్శబహూకృతి...

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు 1944 25 1969 చలన చిత్ర జీవిత రజతోత్సవ చిహ్నం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

ఆదర్శ కుటుంబం

నిర్మాత: ఎ.వి.సుబ్బారావు కథ, దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ

జూన్ 6 విడుదల!

నవయుగ ఉదయంఆటతో ప్రారంభం

25 సంవత్సరాలు కథానాయకుడుగా జయపతాకం ఎగురవేస్తూ 'ధ్రువతారా' అనిపించుకున్న అక్కినేని నాగేశ్వరరావు 26వ సంవత్సరంలో కాలుపెట్టే మహోజ్వల ముహూర్తాన ఆంధ్ర దేశానికి సమర్పించతగ్గ కానుకగా 'ఆదర్శకుటుంబం' చిత్రం రూపొందించాము. ధీరోదాత్త నాయకుడు ధైర్య స్థైర్యాలతో దేశానికి యివ్వతగ్గ మహత్తర సందేశానికి సమోజ్జ్వల రూపకల్పన యిది. ఉమ్మడి కుటుంబాలకు ఉండతగ్గ ఆదర్శాన్ని ఆవిష్కరించే ఉత్తమ చిత్రం. ఈ ఉత్సవం నాటికి ఈ చిత్రాన్ని సర్వాంగ సుందరంగా రూపొందించాలన్న ఉత్సాహంతో నాటి నటీనటులు, టెక్నిషియన్‌లు నిర్మాణ శాఖవారు అంతా ఒక ఉమ్మడి కుటుంబ సభ్యుల వలె తమ యింటి పెళ్లికి సన్నాహాలు చేసుకుంటున్నంత సరదాగా రాత్రింబవళ్లు పని చేశారు. నేడు ఈ చిత్రాన్ని ప్రదర్శనకు సిద్ధం చేశారు. 'ఆదర్శ కుటుంబంలో' చిత్రించిన ఆదర్శంతో పని చేసి చలన చిత్ర సీమలో పి.ఎ.పి. సంస్థ ఒక "ఆదర్శ కుటుంబం" అనిపించుకోతగ్గ స్థాయిలో కృషి చేసి ఒక ఉత్తమ నటనకు చిత్ర శుద్ధితో ఒక ఉత్తమ బహుమతిని సిద్ధపరిచారు ఆంధ్ర ప్రేక్షక కుటుంబం ద్వారా నటసామ్రాట్ పద్మశ్రీ నాగేశ్వరరావుకు చలన చిత్ర జీవిత రజతోత్సవ బహుమతిగ జూన్ 6న సమర్పించ బోతున్నాం—

అగ్రగాములు వెంకట్ సుబ్బారావు పి.ఎ.పి

NVKR

విశాలాంధ్ర పత్రికా సమితి లిమిటెడ్ (సంపాదక బృందం) పక్షాన ప్రచురణకర్త : వి. [illegible] రావు. [illegible] : [illegible] [illegible] : [illegible] [illegible] [illegible]